జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 10 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 275 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఇండిగోకు కేంద్రం గట్టిషాక్

**ఇండిగో షెడ్యూళ్లలో 10శాతం కోత**

**పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు**

**ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో**

న్యూఢిల్లీ,డిసెంబర్9(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన

మిగతా1 2లో..

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

**ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు**

**సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్9(ప్రజాజ్యోతి): రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్

మిగతా 2లో..



అట్టడుగు వర్గాలు, పేదల అభ్యున్నతినే ముఖ్య ఉద్దేశంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ రూపొందించామని ముఖ్యవ ంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఆశించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందిస్తూనే, 2034 నాటికి 1 ట్రిలియ ఎన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడం ఈ విజన్ డాక్యుమెంట్ ప్రధాన లక్ష్యమని పేం ్కొన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ముగింపు కార్యక్రమంలో 'తెలంగాణ రైజింగ్ 204 7' విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, విజన్ డాక్యుమెంట్ ఉద్దేశాలు మరియు లక్ష్యాలను వివరించారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

- రెండ్రోజులు పాటు అట్టహాసంగా సాగిన సదస్సు
- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ విడుదల
- ముగింపు వేడుకల్లో ఆకట్టుకున్న డ్రోన్ షో
- సీఎం రేంవత్‌పై ఆనంద్ మహీంద్ర ప్రశంసలు
- విజన్ అద్భుతంగా ఉందన్న మాజీ ఆర్‌బిఐ గవర్నర్



హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాజ్యోతి): భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీనిని నిర్వహించారు. ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా అండ్ మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి దిశ, విజన్ డాక్యుమెంట్ ఆయనను బాగా ఆకట్టుకుందని వెల్లడించారు.

మిగతా 2లో..

## రెండో రోజు
# పెట్టుబడుల వెల్లువ

### రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

**ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు**

**ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీలో భారీ ప్రాజెక్టులు**

**మొత్తం రూ. 1,11,395 కోట్ల పెట్టుబడులు**

**సీఎం సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు**




హైదరాబాద్ డిసెంబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉ పయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷–తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్ 150 ఎకరాల్లో

మిగతా 2లో..

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం**

**పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం**

**విజన్ డాక్యుమెంట్-2047లో అందరి భాగస్వామ్యం**

**ఆవిష్కరణ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి**




హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు


మిగతా 2లో..

## భారత్‌లో రూ. 1.5లక్షల
# కోట్లు పెట్టుబడి

**మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రకటన**

**ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ**

**స్వాగతించిన ప్రధాని నరేంద్రమోడీ**



న్యూఢిల్లీ,డిసెంబర్9(ప్రజాజ్యోతి): మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి

మిగతా 12లో..

## వ్యక్తిగత వైరమే టారీఫ్‌ల పెంపుకు కారణం

**రష్యా చమురు కొనుగోళ్లు కారణం కాదు**

**ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్**

న్యూఢిల్లీ,డిసెంబర్9(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు

మిగతా 12లో..

## స్కూళ్లకు 6 రోజుల సెలవు

హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు

మిగతా 12లో..

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

**సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు**

**జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ**



హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. ÷ూలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో

మిగతా 12లో..

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మార్చి 14నుంచి ఏప్రిల్ 16వరకు పరీక్షలు**

**ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్**



హైదరాబాద్,డిసెంబర్9(ప్రజాజ్యోతి): తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్,

మిగతా 12లో..

# సంపాదకీయం

## గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.



# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది. 2047 నాటికి జాతీయ జీఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి..

1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసికేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లబించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలానెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుద్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## ఇండిగోకు కేంద్రం గట్టిషాక్

మొదటిపేజీ తరువాయి..

ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవు తుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు.ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు పక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. తీవ్ర ఇబ్బందుల నడుమ.. డిసెంబర్ 5న 700 ÷÷-లట్లైను మాత్రమే నడపగలిగామని సీఈఓ వెల్లడించారు. అయితే.. సోమ, మంగళవారాల్లో పరిస్థితులు కాస్త మెరుగవ్వడంతో మొత్తం 1800 విమానాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రస్తుతం.. 138 గమ్య స్థానాలకు ఇండిగో ప్రయాణాలు కొనసాగుతు న్నాయన్న ఆయన.. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం(అ।నిబిసజీ ఉనీలబి)తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. కేంద్రంతో పూర్తి సహకారంతో ముందడగు వేస్తున్నట్టు తెలిపారు.

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు.

## గ్లోబల్ సమ్మిట్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

సమ్మిట్ వేదికపై మాట్లాడిన ఆనంద్ మహీంద్రా టెక్నాలజీ ఎంత వేగంగా ఎదిగినా, డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత విస్తరించినా హ్యూమన్ టచ్‌కు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదన్నారు. మానవీయ నైపుణ్యాన్ని ఏ సాంకేతికత భర్తీ చేయలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా హ్యూమన్ స్కిల్స్‌కు కీలక పాత్ర ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను పరిశీలించిన తర్వాత లక్ష్యాలను మరింత విస్తృతంగా, పెద్ద స్థాయిలో పెట్టుకోవాలని అనిపించిందని ఆనంద్ మహీంద్రా తెలిపారు. ఆ డాక్యుమెంట్‌ను చూస్తే నిపుణుల అభిప్రాయాలు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆశయాలు కూడా ప్రతిబింబించినట్లు అనిపించిందన్నారు. యువత, మహిళలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలు సమతుల్యంగా ఇందులో పొందుపరిచినట్లు ప్రశంసించారు. ఇంత స్ఫూర్తి దాయకమైన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆనంద్ మహీంద్రా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం స్పష్టమైన దిశ, ధైర్యమైన లక్ష్యాలతో ముందుకు వెళుతున్న నాయకత్వం తెలంగాణలో కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జహీరాబాద్‌లో మహిళలు నిర్వహిస్తున్న బ్యాటరీ తయారీ పరిశ్రమ తమకు గర్వకారణమని ఆనంద్ మహీంద్రా చెప్పారు. మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి రెండూ కలిసొచ్చేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. నాలుగు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్న తన అనుభవంతో చూస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఒక సమఉజ్జీలా కనిపిస్తున్నారని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో ఈ తరహా నాయకత్వం కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో అన్ని సెషన్లు ముగిశాయి. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, అగ్రనటుడు చిరంజీవి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్‌ను రూపొందించారని కితాబిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి దార్శనికతకు అభినందనలు తెలిపారు. 'స్కిల్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారు. అప్పటికే టెక్ మహీంద్రా యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పాను. అయితే, ఆయన లక్ష్యాలు, విజన్ విన్నాక తిరస్కరించలేకపోయాను. తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశాను. ప్రజలు కేంద్రంగా దీన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ గొప్ప అభివృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా నిలిచిందన్నారు. 'హైదరాబాద్ ఐకానిక్ నగరంగా నిలిచింది. ప్రపంచస్థాయి కంపెనీలకు ఇప్పుడు గమ్యస్థానంగా ఉంది. నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఉంది. దేశంలోనే వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఏటా 8-9 శాతం వృద్ధి సాధిస్తే.. తెలంగాణ తన లక్ష్యాలను అందుకోగలదు ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీకి హబ్‌గా హైదరాబాద్ నిలిచింది. భౌతిక మౌలిక వసతులతోపాటు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగాలి. చైనా గ్వాంగ్‌డాంగ్ నమూనాను తెలంగాణ ప్రభుత్వం ఎంచుకుంది. తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ మాత్రమే కాదు.. అన్ బీటబుల్ అని సుబ్బారావు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు విభిన్న ఆలోచనలతో వచ్చిన అందరికీ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. అందరి సూచనలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. 'తెలంగాణ భవిష్యత్తుకు ఈ డాక్యుమెంట్ ఒక దిక్సూచి. డాక్యుమెంట్ రూపకల్పనలో అన్ని రంగాల మేధావుల సలహాలు తీసుకున్నాం. రాష్ట్రంలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు కూడా ప్రాధాన్యం ఇస్తాం' అని చెప్పారు.

# ఘనంగా విజయ్ దివాస్



**నిర్మల్, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ నియోజక వర్గ కేంద్రంలో కొండాపూర్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశానుసరం నిర్మల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విజయ్ దివాస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని విజయ్ దివాస్‌గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ సభ్యులైన రాంచందర్ రెడ్డి, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మూడు విడతల ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ సర్వం సిద్ధం
- శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ
- పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం జిల్లా ఎస్పీ



**నిర్మల్, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీసు శాఖ తరపున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు, అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీసు హాజరు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని తెలిపారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా,క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయి. నిఘా బృందాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. అని తెలిపారు.

# ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని నిగిని గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రసిద్ధిగాంచిన శిఖర్ కైలాష్ టెక్డి ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 5 రోజులగా లింబాజి మహరాజ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక పూజలో లింబాజి మహరాజ్‌తో కలిసి ఈశ్వరునికి అభిషేకం చేయడం తన అదృష్టమని, తెలిపారు. లింబాజి మహరాజ్ ఈ అడవి ప్రాంతంలో ఆలయాన్ని 2002లో ప్రారంభించి 23 సంవత్సరాలు పూర్తి చేసుకొని రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఆలయంగా పేరు పొందుతున్నదని చెప్పారు.ఈ ఆలయానికి మహారాష్ట్ర, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద మొత్తంలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దైవ మార్గమే గొప్ప మార్గమని ఇక్కడ మొక్కుకున్న వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న నమ్మకం ప్రజలకు ఉండడం చాలా గొప్ప విషయమని తెలిపారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జిల్లా నూతన కార్యవర్గం





**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2025-2028 సంవత్సరాలకు మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం రాత్రి వరకు కొనసాగిన బ్యాలెట్ పేపర్ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు ప్రస్తుతం ఉద్యోగుల సమస్యలను, రిటైర్డ్ అయిన ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల సమస్యను పరిష్కరించాలని కోరారు ..అనంతరం జిల్లా ట్రెజరీ అధికారి ఎస్.రాజగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యలను కూడా మర్యాద పూర్వ కలిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లి మాట్లాడగా, వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూస కృష్ణ, బెజ్జంకి జగన్, కోశాధికారి పి.పాపారావు, సహ అధ్యక్షులు కె.నాగేశ్వర్, ఉపాధ్యక్షులు బి.సత్యనారాయణ బి.రాజమౌళి, కె.సంపూర్ణ, కార్యదర్శులు బి.శంకర్ గౌడ్, కె.వైకుంఠం, సంయుక్త కార్యదర్శులు ఎల్.ప్రేమ్‌రావు, కె.మల్లయ్య, నిర్వాహక కార్యదర్శులు పి.తిరుపతి, జె.కైలాసం, పి.సత్తమ్మ, బళ్ళు శంకర్లింగం నాయకులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజల కల సాకారానికి తొలి అడుగు పడిన రోజు

- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు - మంచిర్యాలలో ఘనంగా దీక్ష విజయ్ దివాస్



**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణా ప్రజల కల సాకారానికి తొలి అడుగు పడిన రోజని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాలలో ఘనగా "దీక్ష దివాస్" సంబరాలను ఘనంగా నిర్వహించారు. "దీక్ష విజయ్ దివాస్" వేడుకలలో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేక చేశారు. అనంతరం మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణా ఉద్యమ సారథి ,మాజీ ముఖ్యమంత్రి కే.సి ఆర్ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రము కోసం 11రోజుల పాటు ఆమరణ దీక్షను చేపట్టి డిల్లి మేడలు వంచిన రోజు డిసెంబర్, 9 అని అన్నారు. ఈ రోజునే ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడి న రోజని, తెలంగాణా ప్రజల కల సాకారానికి తొలి అడుగు పడిన రోజని అన్నారు. అనంతరం మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసి ఘనంగా "దీక్షా విజయ్ దివస్" వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రతీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టిజిబికేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో ప్రభుత్వం తెచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయడానికి టీఎన్జీవో ఉద్యోగులు ముందు ఉంటాటు



**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో బాగంగా ప్రభుత్వం తెచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేయడానికి నిరంతరం టీఎన్జీవో ఉద్యోగులు ముందు ఉంటారని మంచిర్యాల జిల్లా టిఎన్జిఓ అధ్యక్షులు గడియారం శ్రీహరి అన్నారు. మంచిర్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం జరిగిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో టీఎన్జీవో నాయకులు కూడా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత జిల్లా కార్యాలయలలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో బాగంగా మంచిర్యాల జిల్లా ఐడిఓసి లో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు .మంచిర్యాల జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ భాస్కర్, అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) పి.చంద్రయ్యలు కోడా పాల్గొనగా కలెక్టర్ కుమార్ దీపక్ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టిఎన్జిఓ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా తెలంగాణలోని ప్రతి నాన్ గెజిటెడ్ ఉద్యోగి మరియు టీఎన్జీవో యూనియన్ నిరంతరం కష్టపడి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, రామ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కుమార్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామ పంచాయితీలలోప్రచారం చేసిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు





**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా హాజీపూర్ గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లడారు. అలాగే హాజీపూర్ మండలం హాజీపూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాధవరపు శ్రీలత బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కూడా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్‌లు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హాజీపూర్ మండలం చిన్నగోపాల్ పూర్ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కోట్నాక భీంరావు ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కూడా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# తెలంగాణ తల్లికి సమస్యలు విన్నవించుకున్న దివ్యాంగులు



**నిర్మల్, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు దివ్యాంగులు తమ సమస్యలు పరిష్కారం చేయాలనీ కలెక్టర్ ఆఫీస్ లోని తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా వారి బాధలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం సంఘ భవనం కావాలని, అంత్యోదయ కార్డులు జారీ చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరు వేలు పెన్షన్ అమలు చేయాలనీ కోరారు. ఇందులో సట్టి సాయన్న, ఇసాక్ అలీ, భగవాన్, సత్య నారాయణ, వెంకటేష్, భూమేష్ తదితరులు ఉన్నారు.

# ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ అని రాష్ట్ర ప్రజల చిర కాల స్వప్నం అయిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన ఘనత సోనియాగాంధీ కెదక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్ నాయక్, అమానుల్లాఖాన్, నాయకులు నేత శ్యామ్,శ్రీపాద శేషాద్రి, జహీర్ , లోకిని జూనీ కుమార్ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చోర్పల్లిలో కాంగ్రెస్ పట్టు బిగింపు 8వ వార్డులో చిట్ల. నారాయణ ఏకగ్రీవ విజయం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 9 ప్రజాజ్యోతి :** ఆసిఫాబాద్ మండలంలోని చోర్పల్లి గ్రామ పంచాయతీలో 8వ వార్డు సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ చిట్ల. నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డ్‌కి చెందిన ఓటర్లు సమిష్టిగా ఆయనపై నమ్మకం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన వార్డులోని ఓటర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేస్తానని ఆయన వెల్లడించారు. చిట్ల. నారాయణ ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన 4వ వార్డు సభ్యురాలు కమ్మరి పులవతి - భీం రావు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. దీంతో గ్రామ పంచాయతీలో వరుసగా ఇద్దరు వార్డు సభ్యులను కాంగ్రెస్ ఏకగ్రీవంగా గెలుచుకోవడంతో స్థానిక నేతలు, కార్యకర్తలు ఉత్సాహం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ స్థానాన్ని కూడా కైవసం చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని భావిస్తున్నారు.

# జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత





**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత మంగళవారం జిల్ల లోని పలు ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలను సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలను అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష చేశారు. అదేవిధంగా వంద శాతం గర్భవతులు నమోదు టీకాలు ఇప్పించడం, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అసంక్రమణ వ్యాధులు వాటి గుర్తింపు, చికిత్సలు కీటక జనిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పైన కూడా సమీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామపంచాయతీ సాధారణ సర్పంచ్ ఎన్నికలలో పాల్గొని వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు అవగాహన కలిగించడం, ఫస్ట్ ఇయర్ కిట్టులను అందజేసి, పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీం నుంచి ప్రశాంతి డిపిఓ, శ్రీనివాస్ సబ్మిట్ అధికారి, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, డాక్టర్ అరుణశ్రీ ప్రోగ్రాం ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములు 41 రోజులు దీక్ష తీసుకొని స్థానిక ఆలయాల్లో ఇరుముడి ఇచ్చి దీక్ష విరమించరాదు

- దీక్షతో భక్తి, క్రమశిక్షణ పెరుగుతుంది - కేరళ గురుస్వామి నంబూద్రి
- అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన శ్రీరాంపూర్ కాలని
- నిప్పుల్లో నడిచిన 2 వేల మంది అయ్యప్ప స్వాములు





**మంచిర్యాల, 9, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** అయ్యప్ప స్వాములు 41 రోజులు దీక్ష తీసుకొని స్థానిక ఆలయాల్లో ఇరుముడి ఇచ్చి దీక్ష విరమించరాదని, దీక్షా పవిత్రతను తగ్గించరాదని కేరళ గురుస్వామి నంబూద్రి విజ్ఞప్తి చేశారు. దీక్షతో భక్తి, క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో సోమవారం అర్థరాత్రి వరకు అయ్యప్ప స్వాములు సామూహికంగా జిల్లా స్థాయిలో అయ్యప్ప సాముల మాహా సంగమం, మహా మండల పడిపూజ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ శ్రీరాంపూర్ శాఖ అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేరళ గురుస్వామి నంబూద్రి పాల్గొన్నారు అన్ని రకాల పూజా కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి. ఈ సందర్భంగా నంబూద్రి గురుస్వామి అయ్యప్ప దీక్షా వ్రత ప్రాచిత్యాన్ని,కేరళ తాంత్రిక పూజా విధానా న్ని వివరించి అయ్యప్ప స్వాములచే సామూహికంగా పడిపూజ చేయించారు.. వారి నుంచి చెడు అలవాటు, వ్యసనాలు దూరం చేసుకొంటనే దీక్షకు సార్ధకత ఉంటుంద న్నారు. మంచిర్యాల మార్వాడీ కాలు భజన బృదం ఆలపించిన భక్తిగీతాలు భక్తి తాలు మనోరంజకంగా ఉండి భక్తులు భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. పూజా మందిరాలను నిర్వాహకులు రంగు,రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడం అందరిని కనువిందు చేసింది. ఈ పడి పూజకు మంచిర్యాల జిల్లాల నలుమూల నుంచె కాకుండా మహారాష్ట్ర సిరివెంచ నుంచి అలాగే పెద్దపల్లి, ఆసిఫాబాద్, భూపాలపల్లి ఏరియాల నుంచి అయ్యప్ప భక్తులు హాజరయ్యారు.

**పాప ప్రక్షాలణకు నిప్పుల్లో నడిచిన అయ్యప్పలు... :** శ్రీరాంపూర్ అయ్యప్ప స్వాములు, భక్తులు మహా మండల పడిపూజలో భక్తులు తమ పాప ప్రక్షాలణ కోసం, భగవంతునిపై నమ్మకంతో భగభగ మెరిచే ఎర్రటి నిప్పులు (అగ్నిగుండాలు)ల్లో 2 వేల మంది ఆయ్యప్ప స్వాములు నడిచారు. రాత్రి ఒంటిగంట వరకు కూడా ఎంతో ఆసక్తితో అఖండ భజన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప షరణు ఘోష నామస్మరణతో శ్రీరాంపూర్ కాలనీ మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ శ్రీరాంపూర్ సలహాదారులు తోట వెంకటేశం, దుర్గం అశోఖ్, చకిలం శ్రావణ్, కోశాధికారి సీహెచ్ సదానందం, కార్యదర్శి పడాల లింగయ్య, భరత్రెడ్డి, జమాల్పూర్ శ్రావణ్, ఉపాధ్యక్షులు అప్పయ్య, సుంకెనపెల్లి రాజేందర్, పొదిల్ల ప్రసాద్, ముల్కల్ల రవికృష్ణ, మెడవేణ చందర్, సురేందర్, దాసరి నవీన్, కళ్యాణ్, తలల శివ, కుమార స్వామి, ఆర్ మధు, వనమాల సత్యనారాయణ, మల్లెత్తుల శ్రీనివాస్, నాతాడి కొండాల్ రెడ్డి, రావి శ్రీనివాస్, సీహెచ్ వేణు, సందినేని సతీష్, జక్కెన రమేశ్, ఆడేటి అశోక్, మా టూరి వంశీ, పాములపర్తి సత్యనారాయణ, ఎగ్గడి వినోద్కుమార్, దాసరి నవీన్, శ్రీనివాస చారి, లక్కం రాజు, కుమారస్వామి, ఆర్ మధు, చింతపవ్వు వేణు, సురేందర్, లక్కం రాజు, అప్పని నగేష్, గుగ్లోత్ రవి, సాత్విక్, కిషన్, మహేష్ కిరణ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వం సోనియాగాంధీ నిరయం వల్లే డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**- కాంగ్రెస్ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**

మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీ కీలకపాత్ర పోషించారని డీసీసీ అధ్యక్షుడు అగంపల్లి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సంజీవ్ ముదిరాజ్, "ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఏర్పాటు చేసిన ఘనత సోనియాగాంధీదే. తెలంగాణ అమరుల



త్యాగాన్ని గౌరవించి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని అమలు చేసింది" అన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, "సీడబ్ల్యూసీ చర్చలు, ప్రజాభిప్రాయం ఆధారంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువల బలం" అని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రజల ఆశయాలే కాంగ్రెస్ విధానాలు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ భావజాలాన్ని విమర్శిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను మతాల పేరుతో విభజించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. భారత నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర అపురూపమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు లింగం నాయక్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, ఫయాజ్, ఆవేజ్, బండి మల్లేష్, ఫక్రూ, వెంకటలక్ష్మి, రామలక్ష్మి, అబ్దుల్ హక్, ప్రవీణ్ కుమార్, ఖాదర్, షా ఫైసల్, తాహేర్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



గద్వాల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో 10 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు.రాష్ట్ర సచివాలయంలో గతేడాది ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది జయ జయహే తెలంగాణ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,పరిపాలన అధికారి భూపాల్ రెడ్డి,ఇతర జిల్లా అధికారులు,కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ దివస్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

గద్వాల (ప్రజా జ్యోతి) డిసెంబర్ 09: గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు చరిత్రత్మక విజయంగా నిలిచిన డిసెంబర్ 9వ తేదీన విజయ్ దివాస్ కార్యక్రమాన్నికి గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయకుడు,మాజీ గద్వాల మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ పాల్గొ ని ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ తల్లికి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పార్టీ కార్యాలయం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ఢిల్లీని వణికించి ప్రత్యేక రాష్ట్ర ప్రకటనను సాధించిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ బిల్లు కోసం





పార్లమెంటులో పోరాడిన తీరును గుర్తుచేసుకున్నారు.ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ త్యాగం చిరస్మరణీయమని అభివర్ణించారు.తెలంగాణ కోసం చేపట్టిన నిరాహార దీక్షలు ప్రజల్లో ఉద్యమ జ్వాలను రగిలించాయని,కేసీఆర్ ధైర్యం అచంచల నిబద్ధత రాష్ట్ర సాధనకు మూలశక్తిగా నిలిచిందని గుర్తుచేశారు.ఉద్యమకారులత్యాగాలు,విద్యార్థుల ప్రాణత్యాగాలు,ప్రజల మద్దతు ఇవి తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి పునాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,వెంకటేశ్వర రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ యూసఫ్,మోనేష్,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,మధు,జనార్ధన్ రెడ్డి,ప్రణయ్,రామచంద్రుడు,శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,ఈశ్వర్ నాయుడు,లక్ష్మీ కాంత్ రెడ్డి,శ్రీరాములు,రఘు నాయుడు,భాస్కర్ గౌడ్,లక్ష్మిరెడ్డి,వీరేష్,గౌడ్,కృష్ణారెడ్డి,మహేష్,వీరేష్,కమ్మరి రాము,వడ్డే కృష్ణ,మెకానిక్ మధు,రాజేష్,కిషోర్,భాస్కర్,గంగన్న,శంకర్,గౌడ్,అంజి,శేఖర్,వెంకటేష్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## " ప్రజలు భయంలేకుండా ఓటు వేయాలి ఎన్నికల డ్యూటీపై పోలీసులకు బ్రీఫింగ్"

**- ఎన్నికల భద్రత కోసం మహబూబ్‌నగర్ పోలీసులు సిద్ధం - అక్రమాలకు తావులేదు : ఎస్పీ దరావత్ జానకి**

మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతియుత, పారదర్శక పోలింగ్ నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు విభాగం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలో పోలీస్ కవాతు మైదానంలో ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, మద్యం, డబ్బు, బహుమతుల పంపిణీ వంటి అక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆమె చెప్పారు. ప్రతి ఓటరు స్వేఛగా ఓటు వేయగల వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే పూర్తయ్యాయి. చట్టవ్యతిరేక చర్యలను కఠినంగా అణచివేస్తాం. ప్రతి పోలీసు సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి" అని ఎస్పీ అన్నారు. మొదటి విడతలో 139 పంచాయతీలలో 7 ఏకగ్రీవం కాగా, మిగిలిన 132 పంచాయతీలలో 1188 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటిని





ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఎన్నికల విధి నిర్వహణపై పూర్తి మార్గదర్శకాలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఉల్లంఘనలు గమనించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అభ్యర్థులు, ఏజెంట్లు లేదా రాజకీయ నాయకుల ఒత్తిడికి లోబడకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు ప్రచారం, పుకార్లను పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే స్పందించి శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని తెలిపారు. "ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు 39 రూట్ మొబైల్ పార్టీలు, 5 స్ట్రైకింగ్ ఫోర్స్, 5 స్పెషల్ స్ట్రైకింగ్ బృందాలు సహా మొత్తం 1186 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, గిరిబాబు, రమణారెడ్డి, సీఐలు, ఎస్సైలు, హోం గార్డులు పాల్గొన్నారు.

## "శాంతియుత ఎన్నికలే ధ్యేయం"కట్టుదిట్టమైన భద్రతతో గద్వాల్ పోలీస్ సర్వం సిద్ధం:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

**స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిబ్బందికి బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ**

గద్వాల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): గురువారం జరగనున్న మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో,జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి.పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు,మద్యం/డబ్బు/ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా,ప్రతి ఓటరు సమన్వయంతో పనిచేసి ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం. శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా





అణచివేస్తాం.ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి" అని సూచించారు.మొదటి విడత మొత్తం గ్రామ పంచాయతీల్లో 106 14 ఏకగ్రీవం కాగా 92

అధికారులకు మరియు సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలింగ్ బూతుల్లో భద్రత,రూట్ మొబైల్ టీంలు,రూట్ ఇన్చార్జులు,క్యూ.ఆర్.టీ,స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి.అభ్యర్థులు, ఏజెంట్లు,రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా స్వేఛగా,ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి.చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి,శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి.అత్యవసర సమాచారం అందిన వెంటనే పై అధికారులను అప్రమత్తం చేస్తూ,సమన్వయాన్ని పటిష్టంగా కొనసాగించాలి.సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లు,తప్పుడు సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి."ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా,ప్రతి పోలీస్ అధికారి గ్రామపంచాయతీల్లో జరిగే స్థానాలలో 35 సమస్యాత్మక 56 సాధారణ 109 పోలింగ్ లొకేషన్ లలో 839 పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి గాను 28 రూట్ మొబైల్ పార్టీలు,4 స్ట్రైకింగ్ ఫోర్స్,2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు,క్యూ ఆర్.టి.లు 4,రూట్ ఇంచార్జ్ లు13 గా సిబ్బందిని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కె. శంకర్,డి ఎస్పీ.వై మొగిలయ్య,అర్.ఐ వెంకటేశ్,గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,ఇన్స్పెక్టర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## "రైసింగ్ తెలంగాణ కాదు... క్లోజింగ్ తెలంగాణ!" — కాంగ్రెస్ పాలనపై మండిపడ్డ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలో జరుగుతున్న పాలన ప్రజలను నిరాశ పరుస్తోందని, "రైసింగ్ తెలంగాణ" అన్న పేరు పెట్టి సమ్మిట్‌లు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవానికి క్లోసింగ్ తెలంగాణ వైపు తీసుకెళ్తోంది అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎరువులకు క్యూల్లో నిల్చుండాల్సి వస్తోందని, పండించిన పంటకు బోనస్ ఇవ్వకపోవడం, 24 గంటల విద్యుత్ మాట వాగ్దానంగా మారిపోయిందని తీవ్రంగా విమర్శించారు. "తాగునీరు ఇవ్వలేని ప్రభుత్వం... రైసింగ్ తెలంగాణ అంటుందంటే ప్రజల మీద నటిస్తున్నట్లే" అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులు నిలిచిపోయాయంటూ ఆయన ఉదాహరణలు ఇచ్చారు. మన్యంకొండ రోప్‌వే ఆగింది, బడ్జెట్ హోటల్ నిర్మాణం స్తబ్దు, పాలమూరు–రంగారెడ్డి విద్యుత్ ప్రాజెక్ట్ పురోగతి మందగింపు, "ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు కాలేదు. రెండు సంవత్సరాలు అవుతున్నా గ్రామీణ స్థాయిలో సంక్షేమం లేక అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదు" అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ప్రజల సమస్యల కన్నా తమ ఆస్తులు పెంచుకునేందుకు ఎక్కువ




ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. విలువైన ప్రభుత్వ భూముల అమ్మకానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. "ఈ ఎన్నికలు ప్రభుత్వానికి హెచ్చరిక. ప్రజలు కుటిల రాజకీయాలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం" అని విశ్వాసం వ్యక్తం చేశారు. సర్పంచ్ గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, "ఎవరూ బెదిరించినా భయపడవద్దు... గ్రామ తీర్మానం ఉంటే ఇళ్లు వస్తాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు, మొగులయ్య గౌడ్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తల్లుల కోసం నూతన సంకల్పం — ప్రభుత్వ ఆసుపత్రిలో 'యెన్నం హెల్త్ కిట్' పంపిణీ

**– "ప్రజల ఆరోగ్యం నా బాధ్యత" : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ నియోజకవర్గంలో తల్లి–శిశు ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళ వారం ప్రత్యేక కార్యక్రమంగా 'యెన్నం హెల్త్ కిట్' లను పంపిణీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవం తర్వాత తల్లులకు మరియు నవజాత శిశువులకు అవసరమయ్యే ఆరోగ్య పరిరక్షణ సామగ్రితో ఈ కిట్‌లను ఆయన స్వంత నిధులతో అందించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహబూబ్ నగర్ ప్రజలు నమ్మి నన్ను ఎన్నుకున్నారు. వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమం నా మొదటి బాధ్యత" అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగే ప్రతి తల్లికి ఈ కిట్‌ను అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యెన్నం హెల్త్ కిట్‌లో శిశు సంరక్షణకు అవసరమైన కీలక వస్తువులు, అవసరమైన ప్రాథమిక వైద్య సామగ్రి ఉండేలా ప్రత్యేక మెడికల్ నిపుణుల సమన్వయంతో కిట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది శిశువుల ఆరోగ్యంపై మొదటి రోజు నుంచే మార్గదర్శకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఆశా వర్కర్ల కోసం ప్రత్యేక విశ్రాంతి గది ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, అర్ ఎం ఓ సమత, సీ హెచ్ ఓ రాము నాయక్, ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరాడి సాధించుకున్నాం

**కేసీఆర్ ఆమరణ దీక్షే ఉద్యమానికి మలుపు : మహబూబ్‌నగర్‌లో విజయ్ దివస్ వేడుకలు**

మహబూబ్ నగర్ డిసెంబర్ 09 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలుపు తీసుకువచ్చిన కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షను జ్ఞాపకం చేస్తూ, ప్రతి సంవత్సరం పాటించే 'విజయ్ దివస్' కార్యక్రమాన్ని మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అనంతరం నాయకులతో కలిసి బెలూన్లు గాలిలోకి ఎగరవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సిద్ధిపేట సభ అనంతరం కెసిఆర్ ఆమరణ నిరాహార



దీక్షకు దిగడం ఉద్యమానికి మలుపు తీసుకువచ్చిందని గుర్తుచేశారు. "తెలంగాణ వచ్చుడో%ా% కేసీఆర్ సచ్చుడో" అన్న నినాదం ద్వారా దేశ రాజధాని ఢిల్లీని కదిలించిన రోజు ఇవాళేనని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన త్యాగం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని, ఉద్యమం మొదలు దీక్ష విరమణ వరకు మహబూబ్‌నగర్ ప్రజలు, నాయకులు కీలకంగా నిలిచారని అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా పనిచేసిన సమయంలోనే కెసిఆర్ రాష్ట్రం సాధించగలిగారని గుర్తుచేశారు. "తెలంగాణ ఏర్పడటం వల్లే స్థానికులకు ఉద్యోగాలు, అవకాశాలు, పదవులు లభించాయి. పదేండ్ల బీ ఆర్ ఎస్ పాలనలో తెలంగాణ ప్రతి రంగంలో అభివృద్ధి సాధించింది" అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో అమరుల త్యాగాలు ఎప్పటికీ మరువరాని వన్నె తెచ్చాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కేసి నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజు, తాటి గణేష్, గిరిధర్ రెడ్డి, నవకాంత్, మోహన్ బాబు అహ్మదుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రీసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు.ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు.మధ్యాహ్నం






రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని,పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రీసైడింగ్ అధికారులకు రిటర్నింగ్, జోనల్ అధికారులు,మైక్రో అబ్జర్వర్ లు,ఇతర సిబ్బంది సహకరించాలన్నారు.మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటర్లకు సకాలంలో పోలింగ్ స్లిప్స్ అందజేయాలన్నారు.మరో రెండు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కొన్ని గ్రీన్ పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

గద్వాల ఐడిఓసి లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో 4 మండలాల్లో 106 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహిస్తున్నామని,పోలింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.40 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు చెప్పారు.బుధవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ కు అవసరమైన మెటీరియల్ ప్రీసైడింగ్ అధికారులకు అందజేసి రూట్ వారీగా వాహనాల్లో వారికి కేటాయించిన గ్రామ పంచాయతీలకు పంపించడం జరుగుతుందన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,మొదటి విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తును నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఈ



## శ్రీ భద్రకాళి దేవస్థానానికి వాల్ ఫ్యాను బహుకరణ

– శ్రీ పేరం వెంకటేశ్వర్లు రజిత, గడ్డంరాకేష్ సాయిశ్రీ దంపతులు



హనుమకొండ డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) : శ్రీ భద్రకాళీ దేవస్థానమునకు పెగడపల్లి వాస్తవ్యులు శ్రీ పేరం వెంకటేశ్వర్లు రజిత దంపతులు గడ్డం రాకేష్ సాయిశ్రీ దంపతులు ఒక క్రాంప్టన్ కంపెనీ వాల్ ఫ్యాను దేవస్థాన ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, పాలడుగుల ఆంజనేయులు, మూగా శ్రీనివాసరావుల సమక్షమున దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది శ్రీ కాంతికుమార్, హరి నాథ్, కృష్ణ తదితరులున్నారు అని శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్ కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ రామల సునీత తెలియచేశారు.

## జీలుగుల గ్రామం అభివృద్దే మా ధ్యేయం
## బి.ఆర్.ఎస్. సర్పంచ్ అభ్యర్థి రావుల అలేఖ్య ప్రదీప్ గౌడ్



ఎల్కతుర్తి డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) : ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపేందుకు బి. ఆర్. ఎస్. పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రావుల అలేఖ్య ప్రదీప్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆశీస్సులు నమ్మకమే తన శక్తి అని పేర్కొన్న అభ్యర్థి అలేఖ్య జీలుగుల అభివృద్ధి మా ధ్యేయం ప్రతి ఇంటి సమస్యను అర్థం చేసుకొని ప్రభుత్వం దాకా తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపిస్తాం. అని ఆమె వెల్లడించారు. ప్రాథమిక వసతులు బలోపేతమే ప్రధాన లక్ష్యం అని అలేఖ్య వ్యక్తం చేశారు. శుద్ధి నీటి కార్యక్రమాన్ని మరింత విస్తరణ చెరువు అభివృద్ధి & వ్యవసాయానికి పూర్ణ సహకారం రహదారి డ్రైనేజ్ రోడ్లు పరిశుభ్రత వీధిదీపాల సౌకర్యాల పెంపు గ్రామంలో శాంతి భద్రతల పటిష్టత మహిళ శక్తీకరణ స్వయం ఉపాధి బడులు వృద్ధులు వికలాంగులకు మరింత ఆదరణ ప్రతి ఒక్కరి సంక్షేమమే మా సంకల్పం అంటూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే చేరవేస్తూ మీరు ఇచ్చిన నమ్మకానికి తలోగ్గేలా ప్రతిరోజు కృషి చేయడం నా బాధ్యత అని వివరించారు ప్రజలే నాయకులు ప్రజలే మా బలం! మీ ఆశీస్సులు ఉంటే గులాబీ విజయ పథాకం జీలుగులలో ఎగురుతుందనే నమ్మకం ఉంది అని అలేఖ్య విశ్వాసంతో ఈ సందర్భంగా తెలిపారు. బృందం బి. ఆర్. ఎస్. వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితా 1వ వార్డు గౌను గుర్తు పెద్ది శ్రీపాల్ రెడ్డి, 2వ వార్డు స్టూల్ గుర్తు రావుల అనిల్, 3వ వార్డు గౌను గుర్తు రావుల రాధిక, 4వ వార్డు గౌను గుర్తు తౌటం తిరుపతి, 5వ వార్డు గౌను గుర్తు బొమ్మగాని కీర్తన,6వ వార్డు గ్యాస్ పోయి గుర్తు రావుల సరిత,7వ వార్డు గ్యాస్ పొయ్యి గుర్తు ఇలసాగరం ప్రశాంత్,8వ వార్డు గ్యాస్ పొయ్యి గుర్తు బండి రజిత,9వ వార్డు గౌను గుర్తు ఆరెపల్లి రమేష్, 10వ వార్డు గ్యాస్ పొయ్యి గుర్తు ఆరెపల్లి శ్రీనివాస్, జీలుగుల గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి గులాబీ జెండానే ఎగరడం ఖాయం అని సర్పంచ్ అభ్యర్థి రావుల అలేఖ్య ప్రదీప్ గౌడ్ ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు
- అధికారులతో సమీక్ష నిర్వహించిన శివ కుమార్ నాయుడు, కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల హనుమకొండ జిల్లా సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడుఅన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మొదటి విడత మండలాల్లో మూడో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలసి ఎన్నికల పరిశీలకులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 11న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించే భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆర్వోలు వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ సామగ్రిని ఇప్పటికే ఆయా మండల కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఈ మూడు మండలా లకు సెలవు దినంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ తనిఖీ చేయాలని ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి, ఏర్పాట్లును పరిశీలించి వాటి నివేది కను అందజేయాలని అధికారులకు తెలియజేశామని సమావేశంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడుకు వివరించారు. అనంతరం జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి ప్రతి వార్డు బ్యాలెట్ పేపర్ ను తనిఖీ చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సామగ్రి, సిబ్బంది తరలింపునకు సరిపోను ఏర్పాటు చేసుకోవా లన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చర్యలు చేపట్టాలని, పోలింగ్ అనంతరం కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం మీ బాధ్యత అభివృద్ధి చేయడం నా బాధ్యత • పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి • పాలకుర్తి నియోజకవర్గ మండలాలలోరెండు సంవత్సరాల కాలంలో 2 వేల కోట్ల అభివృద్ధి పనులు
- ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మింప చేస్తాము • మహిళా సంఘాల అభివృద్ధి కోసం మహిళా సమాఖ్య కోరిక మేరకు రాయపర్తిలో పెట్రోల్ పంపు ఏర్పాటు
- రాయపర్తి మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తాను • రాయపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార సందడి







రాయపర్తి, డిసెంబర్ 9 ప్రజాజ్యోతి : స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాయపర్తి పట్టణం జనసంద్రముగ మారింది. గ్రామాలు, వార్డులు, కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున విస్తృతంగా మంగళవారం ప్రచారం జరిగింది. పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమిష్టిగా ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పట్టణంలోని ప్రతి వీధిలో ప్రజలను పలకరిస్తూ, అభ్యర్థుల గెలుపు కోసం వారు చేస్తున్న ప్రచారం మంచి ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, గ్రామ పురోగతి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తీసుకొస్తోన్న పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిం చడంతో పాటు, పార్టీ అభ్య ర్థులకు సమగ్ర మద్దతు ఇవ్వాలని కోరారు. రాయపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంట వినోద గెలుపు కోసం శ్రమిస్తున్న యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రజల్లో భారీ స్పందనను సంతరించుకున్నారు. మహిళా అభ్యర్థిగా కుంట వినోద గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృక్పథం కలిగి ఉన్నారని, ఆమె విజయం సాధిస్తే రాయపర్తి గ్రామంలో కొత్త మార్పులు, అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని ప్రజలకు వివరించారు. గ్రామంలో ఇంటింటా పర్యటించి, పెద్దలు,పిల్లలు అందరితో మాట్లాడి, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కాంగ్రెస్ కృతనిశ్చయంతో పనిచేస్తుందని నేతలు హామీ ఇచ్చారు. పార్టీ అభ్యర్థి కుంట వినోదకు ప్రజలు భారీ మెజారిటీతో ఓటు వేసి విజయం సాధించేందుకు సహకరించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమ్య నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి, మచ్చ లక్ష్మీనారాయణ, వెంగల నరసయ్య, యాదగిరి, నరసింహ మూర్తి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి, మన గ్రామ మండల స్థాయి నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని పెంచారు.

## స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలించిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియమ్మ

పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర స్వప్నాన్ని నెరవేర్చి తెలంగాణ తల్లిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ అని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. యూపీఏ చైర్ పర్సన్ ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకలల్లో పాల్గొని సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చి నాలుగున్నర కోట్ల ప్రజల కలను సహకారం చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియాగాంధీ అని కొనియాడారు, సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని అన్నారు, ఇది రాష్ట్ర ప్రజల పండుగని కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, అధికారం కోల్పోయినా బిఆర్ఎస్ వారికి ఏమాత్రం అహంకారం తగ్గలేదని, ఇప్పటికైనా పగటికలలు కనడం మానుకోవాలని హితవు పలికారు, బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్ల దోపిడీ జరిగిందని, ఇక ఆపార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు, సీఎం రేవంత్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు, నియోజకవర్గంలో గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు సాగుతున్న తీరు కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పర్వతమ్మ, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్లు కొల్లూరి మధుకర్, సలోద్దీన్ ఆయుబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామ, పట్టణ మహిళా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీలత, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మినీమిద్దెల హసీన, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు కొయ్యాడి సంపత్, బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, నాడెం నాగేశ్వర్లు, గండి గిరి, రామగొని సుధాకర్,1వ వార్డు అధ్యక్షులు లాక్కార్స్ రమేష్, 21వ వార్డు అధ్యక్షులు కొంకిస అరుణ, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, కీసరి వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, నాడెం ప్రదీప్ కన్నా, యూత్ కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి దేశి సాయి పటేల్, కొలువుల నరేష్, బానోతు సంతోష్, భానోతు జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వాత పెట్టాలి

- 420 హామీలు ,బ్రోకర్ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- మహిళలకు ఉచిత బస్సు మొగోళ్లకు డబల్ చార్జీలు
- ఇదే మీ న్యాయం
- ఇందిరమ్మ చీరల పేరుతో 450 కోట్ల స్కామ్
- మోసం చేసిన కాంగ్రెస్కు ఓటేద్దామా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కు ఓటువేద్దామా తేల్చుకొండి





రాయపర్తి డిసెంబర్ 9 ప్రజాజ్యోతి : అలవికాని హామీలతో గద్దెనిమిక్కిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో వాత పెట్టాలని టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలం రాయపర్తి, మైలారం గ్రామాలలో ఎన్నికల లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక గ్రామంలో ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని మట్టి కూడా పోయ లేదని, ఆయన అన్నారు. అలవి కాని హామీ నుంచి అధికారులకు వచ్చిన కాంగ్రెస్కు వాత పెట్టి బి ఆర్ ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థులు గాడి పెల్లి రాజు కుంట వినోద వివిధ గ్రామాల కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ దేవస్థానం బుకింగ్ కౌంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యగులు సస్పెండ్

– భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత

హనుమకొండ డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) : శ్రీ భద్రకాళీ దేవస్థానంలోని బుకింగ్ కౌంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్. నరేందర్, పి.శరత్ కుమార్ లు డూప్లికేట్ టికెట్లను విక్రయించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా, ఆరోపణలు నిర్ధారణ కావడంతో తక్షణం బాధ్యతలను తప్పించి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయుట జరిగినది.అలాగే దేవాలయ అర్చకులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించవలెనని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు. భక్తుల సేవ సులభంగా, పారదర్శకంగా ఉండేందుకు పార్కింగ్ ప్రాంగణం, చెప్పుల స్టాండ్ వద్ద అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.దేవాలయ పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు నచ్చినట్లయితే మాత్రమే సంభావన ఇవ్వవచ్చుని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ డిమాండ్ చేయకూడదని స్పష్టమైన సూచనలు జారీ చేయబడ్డాయి. ఎవరికైనా డిమాండ్ లేదా అవకతవకలు ఎదురైన పక్షంలో వెంటనే దేవస్థాన కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని, అట్లాంటి సందర్భాల్లో సంబంధిత అర్చకులు లేదా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీ భద్రకాళీ దేవస్థానం కార్య నిర్వహణాధికారి సహాయ కమిషనర్,రామల సునీత తెలిపారు.

## ఓటర్లు ప్రలోభాలు ఒత్తిళ్లకు లొంగొద్దు

– నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

– ప్రజాస్వామ్య విశ్వాసంతో ఓటెయ్యండి

– తాసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్





పర్వతగిరి డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజాస్వామ్య విశ్వాసంతో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసిల్దార్ ఎంపీడీవో శంకర్ నాయకులు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిస్సా మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొని మండల స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్ సెర్ప్ డిపిఎం కొల్లూరి శంకర్ లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు కిలోమీటర్ పొడవున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాతంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మతము జాతి ప్రాంతము కులము వర్గము భాష లేకుండా ఎలాంటి ప్రలోభాలకు ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాజీరు. మండల సమైక్య ప్రతినిధులు స్వప్న ఫరీదా బేగం, సిడిపిఓ దేబోరా, సీసీలు కొమురయ్య, శ్యాంసన్, సుధాకర్, దేవేంద్ర, ఐసీడీఎస్ సూపర్వైజర్లు వివో ఏలు, వివో ప్రతినిధులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, మండల సమైక్య సిబ్బంది పూజారి రాధిక, చిట్టి మల్ల అరుణ, స్వయం సహాయక బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇస్తే కోతూరు గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

– స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య



రాయపర్తి డిసెంబర్ 9 ప్రజాజ్యోతి : రాయపర్తిస్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించి ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తూరు గ్రామ స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్య అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర్య అభ్యర్థి కొమ్మినేని విద్యా మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన త్రాగు నీరు సీసీ రోడ్లు,సైడ్ కాలువలు వంటి ప్రధాన సమస్యలను తీర్చుతానని అన్నారు.ప్రజలు తన గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ యువత డిమాండ్లను నెరవేరుస్తానని,వారి నమ్మకం కోసం బాండ్ పేపర్ రూపంలో రాసిస్తానని అన్నారు.

## న్నికల సామాగ్రి గది నీ పరిశీలించించిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



రాయపర్తి, డిసెంబర్ 9 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మంగళవారం అకస్మికంగా సందర్శించి ఎన్నికల సామాగ్రి కలిగిన గదులను పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మొదటి విడతలో ఈనెల 11న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోసం ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె కౌంటింగ్ రూమును, పోలింగ్ స్టేషనులను సంద ర్శించి సలహా సూచనలను అందించారు. గదుల పక్కనగల ఎక్స్ట్రా మెటీరియల్ తొలగించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా ఎన్నికలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్ర మోహన్, రిటర్నింగ్ ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఆశతో ఉన్నవాడికి కాకుండా ఆశయంతో ఉన్నవాడికి ఓటు వేయండి

బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి చౌదరి పెల్లి సతీష్



లింగాల గణపురం, డిసెంబర్, 12 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎలక్షన్‌లో భాగంగా మొదటి విడుదల లింగాల గణపురం మండలం లోని. మాణిక్య పురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి చౌదరిపల్లి సతీష్ ప్రచారం నిర్వహించారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలందరికీ అందుబాటులో ఉంది ఊరును అభివృద్ధి పథంలో నడిపేందుకు తమకు అవకాశం ఇవ్వాలని ఆశతో కాకుండా ఆశయంతో ఉన్న వాడికి పదవి బాధ్యతలు అప్పగించాలని పాలకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటానని భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి చౌదర్పల్లి సతీష్ తెలిపారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

### బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వడ్ల శోభన్ బాబు

ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి :
స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వడ్ల శోభన్



బాబు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య రాకుండా చూసుకుంటానన్నారు. పార్టీలకు అతీతంగా ఉండి పని చేస్తానన్నారు . అభివృద్ధి చేసే వాడికి పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వడ్ల నవ్య, పరశురాములు, రవి ఇస్త్రారి, కనకయ్య, ఐలయ్య నరసయ్య, రాజేషు , ప్రశాంతు మైసయ్య, పోషమని ,వెంకటమ్మ ,కావ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు పలకలు స్వీట్లు పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ జస్

ఆలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రెండో వార్డులో సోనియా



గాంధీ జన్మదిన సందర్భంగా అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు పలకలను మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాన రాశి మార్కు, కట్ట గుమ్మల సాగర్ రెడ్డి ,నీలం వెంకటస్వామి, ఎగిడి శ్రీశైలం, మోతే మల్లయ్య, వెంకటేష్ ,మహేష్ ,దావీద్ ,మత్తయ్య, తిరుపతి ,అంగన్వాడి టీచర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోడ్పాటు.. నరేందర్ గౌడ్ సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చిటికెల సుజాత జానయ్య**

మిర్యాలగూడ,డిసెంబర్ 09,( ప్రజాజ్యోతి ):
నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)తోడ్పాటు, సీనియర్ కాంగ్రెస్ నేత గుండు నరేందర్ గౌడ్ ల సహకారంతోతక్కెళ్ళపాడు గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిటికెల సుజాత





జానయ్య అన్నారు. మంగళవారంమిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరేందర్ గౌడ్ తో పాటుగా కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింట ప్రచారాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ స్థానం ఎస్సీ మహిళా రిజర్వేషన్ కావడంతో గృహిణిగా ఉన్న తాను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఆకర్షితులై, ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు మొట్టమొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తక్కెళ్లపాడు గ్రామం అభివృద్ధికినోచు కోలేదన్నారు. ఆనాటి ప్రభుత్వం అందించిన నిధులనుసద్వినియోగం చేయకుండా దుర్విని యోగం చేయడం వల్ల తక్కెళ్ళపాడు గ్రామం అభివృద్ధిలో వెనకబడిం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంతోపాటు, ప్రజాపాలన లో భాగంగా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసాను గ్రామం కోసం ఖర్చు చేసి తక్కెళ్లపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారముతో గ్రామంలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను ఏడాది లో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆలోచన చేయండి.. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**తుంగతుర్తి నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత మాదే..**

**పల్లెల్లో గత పదేళ్లలో జరిగిన అభివృద్ధే ఇప్పటికీ కనిపిస్తున్నది**

**కెసిఆర్ పేరు తల్చకుండా సీఎంకు రోజు గడవదు**

**డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు**

**సర్పంచ్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్**

తుంగతుర్తి, డిసెంబర్ 9,(ప్రజా జ్యోతి):
డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజు అని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9 న విజయ్ దివాస్ ను పురస్కరించుకొని మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలభిషేకం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేస్తూ మాట్లాడారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే జరిగిందని గుర్తు చేశారు.తాను ఎమ్మెల్యేగా పదేళ్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉ ంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమించానని, తనకు కేటాయించిన సీడీఎఫ్ నిధులతోపాటు ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్టీ, సుడా నిధులన్నీ అభివృద్ధి పనులకే కేటాయించినట్లు చెప్పారు. రెండేళ్ల క్రితం వరకు కళకళలాడిన పల్లెలు,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటినీ అర్థం చేసుకొని పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంతో గత ఎన్నికల్లో గిరిజనులు తమ తండాల్లో సర్పంచ్‌లను ఏకగ్రీవం చేసుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల అభ్యర్థులను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తూ



బలవంతంగా ఏకగ్రీవాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.ఆరు గ్యారెంటీ ల పేరుతో రూ.72 వేల కోట్లు ఖర్చు పెట్టామని ప్రభుత్వం గొప్పలకు పోతున్నదని, క్షేత్రస్థాయిలోకి వెళ్తే కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలకు తులం బంగారం, యువతులకు ఇస్తామన్న స్కూటీలు, మహిళలకు రూ.2,500ల ఊసే లేకుండా పోయిందని మండిపడ్డారు. ఇక రైతుబంధు నాట్ల సమయానికి వస్తుందన్న గ్యారెంటీ కూడా లేకుండా పోయిందన్నారు. నాట్లకు రావాల్సిన రైతుబంధు.. ఓట్లకు ఓట్లకు ఇచ్చే పథకంలా తయారైందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఏనాడూ లేని యూరియా కష్టాలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ కనిపించాయని చెప్పారు.స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకొని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, ఎస్ ఏ రజాక్,మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు పులుసు యాదగిరి, వివిధ మండలాల అధ్యక్షులు రఘునందన్ రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఉపేందర్, సోమేశ్వర్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి పదవి కోసం కాదు.. సేవ కోసం ముందుంటా

### సర్పంచ్ గా గెలిపించండి.. పరిష్కారం చూపే సేవకురాలుగా మీ ముందు

### వెలుగుపల్లి సర్పంచ్ అభ్యర్థి బద్దం మౌనిక రంజిత్ రెడ్డి

**తుంగతుర్తి, డిసెంబర్ 9,(ప్రజా జ్యోతి):**
ఈ ఊరి బిడ్డగా సర్పంచ్ గా నన్ను



గెలిపిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం చూపే సేవకురాలి గా మీ ముందు ఉ ంటానని వెలుగుపల్లి సర్పంచ్ అభ్యర్థి బద్దం మౌనిక అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో బి జనసేన పార్టీలు బలపరిచిన బిజెపి పార్టీ అభ్యర్థి బద్దం మౌనిక నాయకులు తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మౌనిక గెలుపుకు మద్దతుగా జనసేన రాష్ట్ర నాయకులు మేకల సతీష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... వెలుగు పల్లి గ్రామం కలసికట్టుగా సేవ చేయడానికి మన ముందుకు వస్తున్న మౌనికను బాధ్యత ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమం పారదర్శక పాలన చేస్తుందని అన్నారు. ఈ గ్రామానికి నేను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వస్తున్నానని, నేను చేసిన సేవలను గుర్తెరిగి మౌనికను గెలిపించుకుంటే రానున్న రోజుల్లో ఈ గ్రామాన్ని అభివృద్ధికి మరింత అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలా



ప్రోత్సహించేందుకు పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, జనసేన బలపరిచిన బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీహరి, మాజీ ఎంపిటిసి మట్టిపల్లి కవిత,నాయకులు గుడిపాటి వీరయ్య, గుడిపాటి ముత్తయ్య, జలంధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో నాడు తండ్రి,,నేడు కొడుకు

### భారీ మెజారిటీతో గెలుపు కాయమంటున్న కిషన్ రావు

**చింతపల్లి డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)**
రోజుకో రూపుదలుస్తున్న స్థానిక ఎన్నికలు.గ్రామాల్లో స్థానికి ఎన్నికల కోసం సర్పంచుగా పోటీ చేస్తున్న



అభ్యర్థులు ఓటర్లను కూడగట్టే పనిలో పడ్డారు.అయితే ప్రతి ఒక్కరు రాజకీయంగా ఎదగడంకోసం చేయని ప్రయత్నం లేదని చెప్పొచ్చు.ఇక చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామపంచాయతీలో ఇరు పార్టీల మధ్య ప్రచారాలు జోరు ఊపందుకుంది.అయితే బిఆర్ఎస్ పార్టీలో సర్పంచిగా పోటీచేస్తున్న ఉజ్జిని కిషన్ రావు తండ్రి బాబురావు నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీలో మహావృక్షంగా ఎదిగాడు.మునుగోడు,దేవరకొండ నియోజకవర్గల్లో బాబురావుకి గట్టిపట్టు ఉ ండేది.ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా నిత్యం ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కారం చేసే వ్యక్తి బాబురావు.సీపీఐ పార్టీలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు గొప్ప



నాయకుడిగా పేరు పొందాడు.అలాంటి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తే బాబురావు తనయుడే ఉజ్జిని కిషన్ రావు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు నుండి తెలంగాణ సాధన కోసం ఉద్యమ బాటలో నడిచిన వ్యక్తి.సంధర్భన్ని బట్టి తీర్మలాపురం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు సమస్యల పరిస్కారం చేసేవాడు.గ్రామాభివృద్ధి కోసం8 నిత్యం తపనపడే వ్యక్తి.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తీర్మలాపురం గ్రామం నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు అయింది.నాటి నుండి నేటివరకు ఊరినిండా సీసీ రోడ్లు,విధి దీపాలు,మంచి సమస్య,ఇలా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు చెప్పుకొచ్చారు.గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో కిషన్ రావు ఎమ్మెల్యేకు అనుచరుడిగా ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడ్డాడు.ఇలా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలు ఆశీర్వాధిస్తే మరింత అభివృద్ధికి,మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను కపడుకుంటానని బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు గ్రామస్తులను కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తేనే నిజమైన సంక్షేమం

### కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు న్యాయం ఝాన్సీ రాజిరెడ్డి ఎమ్మెల్యే పిలుపు



**తుంగతుర్తి, డిసెంబర్ 9,(ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తేనే నిజమైన సంక్షేమమని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం ఉందని, పేదలకు అత్యుత్తమ సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల కోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఆమె అన్నారు. మందుల సామెల్ ఎమ్మెల్యే అయిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గాన్ని కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే మండల పరిధిలోని వెంపటి గ్రామంలో అంగన్వాడి బిల్డింగ్ మంజూరు చేయడంతో పాటు నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులకు రూ .1 లక్ష రూపాయలు ఇవ్వడమే కాకుండా చిన్నతనంలో తండ్రిని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారులకు లక్ష ఇచ్చి ఆదుకోవడమే కాకుండా, ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కొత్త కాలంలో ఉన్నటువంటి హై టెన్షన్ విద్యుత్ వైర్లను ఇతర ప్రాంతానికి మార్చిన ఘనత మన ఎమ్మెల్యే మందుల సామెల్ ది అన్నారు. అలాంటి నాయకుడి ఆశీస్సులతో బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. పింఛన్ల పెంపు,రైతు రుణ మాఫీ, ఉచిత బియ్యం,రూ.500 గ్యాస్ సిలిండర్, విద్యార్థులకు ఉచిత విద్య, ఉద్యోగాల కల్పన లాంటి పథకాలు ప్రజలు ఆర్థికంగా ముందుకు రావడానికి సహాయపడుతున్నాయని ఆమె గుర్తుచేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లాగనే గ్రామాల్లో కూడా అదే పాలన ఉ ండాలన్నారు. గ్రామాలకు అనుసంధానం కావాలంటే కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలనీ ఆమె స్పష్టం చేశారు.
సర్పంచ్ అభ్యర్థులు గెలిస్తే నిధులు, అభివృద్ధి, రోడ్లు, మంచినీరు, వెలుగులు ఏదీ ఆగదని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలు ప్రజలు కూడా రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెస్ ఉ న్నది కాబట్టి గ్రామంలో కూడా కాంగ్రెస్ నాయకత్వం ఉండాలని అభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు.మీ ఓటు అభివృద్ధికి, మీ ఓటు భవిష్యత్తుకు అని ఝాన్సీ రాజిరెడ్డి చివరిగా పిలుపునిచ్చారు.

## లిసర్పంచ్ పోటీలో నాగెల్లి రమేష్ ఎంట్రీతో గుండాల రాజకీయాల్లో కలకలంలి

**గుండాల, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):**
గుండాల గ్రామ రాజకీయాలలో పెద్దల జాగ్రత్తలు %–% యువకుల





దూకుడు అని చెప్పుకునే తరహాలో మార్పు కనిపిస్తోంది. స్థానిక సర్పంచ్ పదవిలో పార్టీ నాయకులు ఎవరు ముందుకు రాకపోవడంతో, బీఆర్ఎస్ జెండాను స్వయంగా ఎత్తుకున్న యువ నాయకుడు నాగెల్లి రమేష్ రంగంలోకి దూసుకొచ్చాడు. “పార్టీ కోసం డీ అంటే డీ!” అంటూ గుండాల బీఆర్ఎస్ యువకుల టీంకు జోష్ పెంచిన రమేష్, ప్రచారానికి సిద్ధమవుతుండగా, గ్రామంలో రాజకీయం ఉరకలు వేస్తోంది.యువ శక్తి ఒక్కటైతే తామ్ గెలుపే లక్ష్యం అంటూ యువజనం ఇప్పటికే ఓటర్లను పలకరిస్తోంది.పెద్దలు మౌనం%ొ% యువతే ముందుకు రమేష్ ఎంట్రీతో బీఆర్ఎస్ శిబిరంలో ఉత్సాహం రేపటి నుంచి గుండాల ప్రచారం వేడి గరిష్టం“యువతకు అవకాశం గుండాలకు అభివృద్ధి” అన్న నినాదాలతో గ్రామంలో కొత్త రాజకీయ అలజడి రేపుతున్న బీఆర్ఎస్.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మరికొండ గణేష్ ఎంపిక..

**భువనగిరి.డిసెంబర్ 9(ప్రజాజ్యోతి):**
జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థి మరికొండ గణేష్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 13 నుండి 17 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని పాట్నాలో జరుగు 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో %ఖ% అండర్ 17,1500 మీ అథ్లెటిక్స్ లో పాల్గొననున్నారు. మంగళవారం శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం



గణేష్ ను అభినందించి మేమేంటో అందజేసి శాలువాతో సన్మానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ పర్యవేక్షణలో గణేష్ శిక్షణ పొందుతు న్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనీమియా వ్యాధితో బాధపడుతున్న
# మహిళకు సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న సునీత (28) కు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో రాజంపేట్ మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ప్రస్తుతం రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత ప్రసాద్ కు అభినందనలు తెలియజేశారు.

# మీలో ఒక్కడిగా మీ సేవకుడిగా దగ్గరి స్వామి



**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి దగ్గరి స్వామి ప్రచారాన్ని వేగవంతం చేశారు. "మీలో ఒక్కడిగా%" మీ సేవకుడిగా ఉంటాను" అంటూ ప్రజల మద్దతు కోరుతున్న ఆయన, టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని ప్రతి వీధిలో ప్రజలను కలుసుకున్న స్వామి, గ్రామ సమస్యలపై తనకున్న అవగాహనను వివరించారు. తాగునీరు, మురికికాల్వలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, మార్కెట్ కమిటీ హాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థి దశ నుంచే గ్రామ సేవలో ఉ న్నానని గుర్తుచేసుకున్న ఆయన, గతంలో ఎన్నో సమస్యలను పరిష్కరించామని తెలిపారు. రానున్న రోజుల్లో రాజంపేటను అన్ని రంగాల్లో అగ్రగామి గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు వాగ్దానం చేశారు. అంతేకాక, "టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి" అంటూ గ్రామస్థులను కోరారు.

# రాజంపేట సమగ్ర అభివృద్ధే లక్ష్యం

– కొప్పుల నరేష్



**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామ అభివృద్ధే తన ఏకైక ధ్యేయమని సర్పంచ్ అభ్యర్థి కొప్పుల నరేష్ తెలిపారు. గ్రామ సమస్యలను లోతుగా అర్థం చేసుకుని, గత ఐదేళ్ల గా ప్రజల్లో పనిచేసిన అనుభవమే తనకు బలం అని పేర్కొన్నారు. గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే సమయం వచ్చిందని, ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి 2,000 ఆర్థిక సహాయం, వృద్ధుల%-%మహిళలకు అర్హులందరికీ పింఛన్, ఆడపిల్ల పెళ్లికి పుస్తె మట్టెలు %-% 25 కేజీల బియ్యం, ఆకలితో బాధపడే కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందిస్తానని నరేష్ హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాలకు కొత్త భవనాలు, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కొత్త గ్రంథాలయం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, నిరుద్యోగ యువతకు విద్య సహాయం, గ్రామంలోని నీటి సమస్యల పరిష్కారం ముఖ్య లక్ష్యాలుగా పేర్కొన్నారు. నెలకు రెండు సార్లు వార్డు వార్డు తిరిగి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే వ్యవస్థను అమల్లోకి తెస్తానని నరేష్ స్పష్టం చేశారు. యువత%-%విద్యార్థుల అభివృద్ధికి ఆటస్థలం ఏర్పాటు, దేవాలయ భూములను కాపాడి గ్రామ ఆదాయ వనరులుగా మార్పు, ప్రభుత్వ భూములపై కబ్జాలను అరికట్టడం, ముఖ్య చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి గ్రామ భద్రతను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థి దశ నుంచే గ్రామ కోసం పోరాడిన నరేష్, గత ఎన్నికల్లో 14వ వార్డు సభ్యుడిగా గెలిచిన ప్రజానాయకత్వాన్ని గుర్తుచేసుకున్నారు. గ్రామ ప్రజల ప్రేమ%-%మద్దతుతో మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన ఆయను "రాజంపేట అభివృద్ధి తప్ప నాకు ఎలాంటి స్వార్థం లేదు%" ఒక అవకాశం ఇవ్వండి" అని విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని మహిళలు, యువత, రైతులు నరేష్‌కు తమ మద్దతును ప్రకటిస్తూ "పాన్ గుర్తుకు భారీ మెజార్టీతో గెలిపిస్తాం" అని తెలిపారు.

# రాజంపేటను ప్రతిరంగంలో ముందంజలో నిలుపుతాం

– కాసం శ్రీరామ్





**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామాభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని సర్పంచ్ అభ్యర్థి కాసం శ్రీరామ్ మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని ప్రతి రంగంలో ముందంజలో నిలిపే సమగ్రమైన ప్రణాళికను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి తీసుకురాబోతున్నానని శ్రీరామ్ తెలిపారు. ప్రచురించిన ప్రణాళికలో ప్రముఖ పథకాలు ఉన్నాయి: గ్రామంలోని దేవాలయాలు, పురాతన కట్టడాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మత్తులు, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు విద్యార్థుల కోసం పుస్తకాలతో నిండిన ఆధునిక గ్రంథాలయం నిర్మాణం యువత కోసం శాశ్వత క్రీడా ప్రాంగణం ఏర్పాటు చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రతిరోజు ఉచిత ట్యూషన్ పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రతి మూడు నెలలకు ఉచిత మెడికల్ క్యాంప్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన పుస్తకాల అందుబాటు కూరగాయల విక్రయానికి శాశ్వత మార్కెట్ మహిళల కోసం అంగన్వాడి భవనాల నిర్మాణానికి సహకారం అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్నీటి కొరతకు శాశ్వత పరిష్కారం లి గ్రామంలోని అన్ని వీధుల్లో కరెంట్ స్తంభాలు, ఎల్ఈడి బల్బులు సిమెంట్ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రతి వీధి అభివృద్ధి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిగ్రామం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా అర్హులైన వృద్ధులు, మహిళలకు పెన్షన్ అందుబాటు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలుఆరోగ్యం %-% భూగర్భజలాల సంరక్షణ ముఖ్య చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రభుత్వ భూములపై అక్రమాలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ గ్రామ అభివృద్ధిప్రజల సంక్షేమం కోసం ఈ పథకాలను అమలు చేస్తానని కాసం శ్రీరామ్ స్పష్టం చేశారు. ప్రజలను ఉద్దేశించి "మీ అమూల్యమైన ఓటును బంతి గుర్తుకు వేసి నన్ను గెలిపించండి%" రాజంపేట గ్రామాన్ని మార్పు దిశగా తీసుకెళ్దాం" అని విజ్ఞప్తి చేశారు.

# అసలైన ఆట ఇక షురూ

**మోర్తాడ్ డిసెంబర్ 9(ప్రజా జ్యోతి)** నామినేషన్ ల ఉ పసంహరణ ముగియడం పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులు జరుగడం ఇక అసలైన ఆట ప్రారంభం కానుంది. ఆర్మూర్ డివిజన్ పరిధిలో మూడవ విడత ఎన్నికలలు ఈ నెల 17 న జరుగనుండటంతో అన్ని గ్రామాల్లోను అభ్యర్థుల ఖరారు ప్రక్రియ మంగళవారం ముగిసింది. చాలా గ్రామాలలో ద్విముఖ పోటీలే కనిపిస్తుండగా కొన్ని గ్రామాలలో త్రిముఖ చతుర్ముఖ పోటీలు కూడ ఏర్పడ్డాయి. వార్డు స్థానాలలోను దాదాపు ఇదే పరిస్థితి. ఏకగ్రీవం అయినా వార్డు స్థానాలు చాలా తక్కువే. మంగళవారం సాయంత్రం వరకు ఉ పసంహరణకు గడువు ఉండటంతో రాయబారాలు బాగానే జరిగినట్టుగా తెలుస్తోంది. ముఖ్యంగా మోర్తాడ్ లాంటి మేజర్ గ్రామ పంచాయతీ మండల కేంద్రాలలో పోటీ గట్టిగానే ఉండేట్టు స్పష్టం అవుతుంది. మోర్తాడ్ సర్పంచ్ స్థానానికి నలుగురు అభ్యర్థులు రంగంలో వున్నారు. నిన్నటి వరకు చాప కింద నీరులా ప్రచారం చేసుకున్న అభ్యర్థులు ఇక అసలైన ప్రచారం కు తెర లేపుతున్నారు. ఇప్పటికే కుల సంఘాలను మచ్చిక చేసుకుని తాయిలాలు ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకున్నట్టు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అసలు ఎవరికీ మద్దతూ ఇవ్వనున్నారో సమాధానం లేని ప్రశ్న యే. కుల సంఘాల పెద్దలతో మాట్లాడిన కూడ యువ ఓటర్లు ఎవరికీ మద్దతుగా వుంటారో తెలియని పరిస్థితి. గతంలో లాగా ప్రస్తుత పరిస్థితి లేదని, సంఘ పెద్దల మాటలు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా యువ ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నమే ఎక్కువగా నడుస్తున్నట్టు గ్రామాల్లో పరిస్థితులు కనిపిస్తున్నాయి. అభ్యర్థులు పోటీ లో ఎక్కువగా వుంటే తాము ఆశించిన మేర ఓట్లు పడితే చాలనే ధీమాలో అభ్యర్థులు వున్నట్టు వినికిడి. ప్రధాన ప్రచార పర్వం నేటి నుండి ప్రారంభం అయ్యే అవకాశం ఉండటంతో దానికి అనుగుణంగా పావులు కదుపుతున్నారు. మూడవ విడత ప్రచారం ఈ నెల 15 న సాయంత్రం ఐదు గంటలకు ముగియనుంది. అంటే కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే తమ అనుకూలతను చాటుకోవాల్సిన పరిస్థితి వుంది. ఓటర్లు ఎవరికీ ఓటు వేస్తారో మటుకు అభ్యర్థులు అంచనా వేయలేకపోతున్నారు. పార్టీ ల ప్రమేయం లేకుండా జరిగే ఎన్నికలు కాబట్టి ఆ అవసరం లేకుండానే ప్రచారం చేసుకోవాలని చాలా మంది అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నట్టు వినికిడి. పార్టీ లపై భిన్న వైఖరిలు కనిపిస్తున్న నేపథ్యంలో ప్రజల ముందు వాటి ప్రస్తావన తేకుండానే తాము ఏమి చేస్తామో అన్న విషయంలోనే ప్రధాన ద్రుష్టి పెట్టి ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తుంది. అధికార పార్టీ సర్పంచ్ లు ఉంటేనే నిధులు వస్తాయని ప్రచారం చేసుకున్నారని, అయితే అది వాస్తవం కాదని ఎవరు గెలిచినా గ్రామపంచాయతీ లకు రాజ్యాంగం ప్రకారం నిధులు సమకూరుతాయంటూ ప్రతిపక్ష పార్టీ ల నేతలు ప్రచారం చేస్తున్నారు. ఏది ఏమైనా నేటి నుండి జరిగే ప్రచారమే విజయావకాశాలపై ప్రభావం చూపుతుందని అందువల్ల అభ్యర్థులు అందరు కూడ ఆ దిశగానే పావులు కదుపుతున్నట్టు ఒరవడి కనిపిస్తుంది. మొత్తానికి అసలు ఆట కు తెర లేవడంలో చేతిచమురు కూడ భారీగానే వుండే పరిస్థితి వుంది. ఎవరు ఎలాంటి ప్రచారం నిర్వహిస్తారో కుల సంఘాల మద్దతు ఎవరిని వారిస్తుందన్నది బ్యాలెట్ బాక్స్ లు తెరిస్తే గాని స్పష్టం రాదు

# సైకిల్ పై వినూత్న ప్రచారం

స్వతంత్ర అభ్యర్థి ఎల్లాద్రికి ప్రజల ఆదరణ



**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాణిక్య ఎల్లాద్రి ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నారు. సైకిల్‌పై గ్రామ వీధుల్లో తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. గ్రామాభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలపై తన ప్రణాళికలను ప్రజలకు వివరించారు. రాజకీయ ఖర్చులు తగ్గించి ప్రజలకు చేరువయ్యే ఉద్దేశంతో సైకిల్ ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు."బ్యాట్ గుర్తుకు ఓటేయండి" అని ఓటర్లను కోరిన ఎల్లాద్రి, ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కామారెడ్డి కలెక్టరేట్‌లో
# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 9. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు భార్య
# నేడు భర్త ప్రజాసేవ కోసం

3వార్డులో కుంభాజీ నరేష్ బరిలో"

**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో 3వార్డు నుండి గ్యాస్ సిలిండర్ గుర్తు అభ్యర్థి కుంభాజీ నరేష్ ప్రజలను ఆశీర్వదించమని కోరారు. గత ఎన్నికల్లో తన సతీమణి విశాలపై ప్రజలు



ఉంచిన నమ్మకంతో వారిని గెలిపించారని గుర్తుచేసిన నరేష్, ఇప్పటి ఎన్నికల్లో కూడా తన సేవాభావాన్ని గుర్తించి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తాను గతంలో చేసిన అభివృద్ధి పనులు ఈ ఎన్నికల్లో తనకు విజయం తెస్తాయని నరేష్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంకా 3వార్డులో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు నన్ను గెలిపిస్తే మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో ఎల్ఈడి లైట్లు డ్రైనేజీ, తాగునీటి సమస్యలు లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభ్యర్థి కుంభాజీ నరేష్ ప్రజలను ఉద్దేశించి "మీ అమూల్యమైన ఓటును గ్యాస్ సిలిండర్ గుర్తుకు వేసి నాకు గెలుపునందించండి" అని కోరారు.

# నువ్వా నేనా అన్నట్లు హోరెత్తిస్తున్న ప్రచారం

– గ్రామ అభివృద్ధి హామీలతో మూడు ప్రధాన పార్టీల ఘర్షణ

– ప్రచారానికి తెరపడింది







**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం నువ్వా నేనా అన్నట్లే ఉత్కంఠ భరితంగా సాగింది. చివరి రోజుకు చేరేసరికి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని మరింత వేగవంతం చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ తరఫున దుబ్బని శ్రీకాంత్ దూకుడు బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్ గ్రామ అభివృద్ధి కోసం భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

- **వరదల సమయంలో స్మశాన వాటికకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**
- **గ్రామంలో వారాంతపు సంతలు**
- **అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**
- **రహదారి, నీటి సదుపాయాల అభివృద్ధి**

అనే అంశాలను ప్రజల హామీ ఇస్తూ ప్రజల్లో విశ్వాసం నింపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆముద నాగరాజు ముమ్మరంగా ప్రచారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆముద నాగరాజు తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. స్థానిక ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే గ్రామ అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొంటూ, గత పాలనలో గ్రామాలకు నిధులు రాక గ్రామాభివృద్ధి నిర్లక్ష్యం గురైందని విమర్శించారు. బీజేపీ నుంచి ర్యాలీలు బీజేపీ తరఫున పోటీ చేస్తున్న పిట్ల శ్రీనివాస్ గ్రామంలో వాడవాడల పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. శ్రీ వెంకటేశ్వర దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ భూముల%-%దేవాలయ భూముల రక్షణ చేయనున్నట్లు హామీ ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి హామీల వర్షం ఏ పార్టీ ప్రచారం చూసినా గ్రామ అభివృద్ధే ప్రధాన ఎజెండా.

**అభ్యర్థులు ప్రజలకు ప్రధాన చౌరస్తాలో ఎల్ఈడి లైట్లు**

- **సీసీ కెమెరాల ఏర్పాటు**
- **డ్రైనేజ్ సిస్టమ్ నవీకరణ**
- **నూతన సీసీ రోడ్లు**
- **దేవాలయ భూముల ప్రభుత్వ భూములకు రక్షణ**

అన్న అంశాలను విస్తృతంగా హామీ ఇస్తూ ఓటు కోసం ప్రజలను కోరారు. ప్రచారానికి ముగింపు తీర్పు జనాలదే ఆరు రోజులుగా ఊపందుకున్న ప్రచారం నేటితో ముగిసింది. ఇప్పుడు ప్రజలు ఎవరికీ తీర్పు ఇస్తారో ఆసక్తిగా ఎదురుచూడాల్సిందే.


# కేజీబీవీలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: రమణ





**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మానసిక సమస్యలు మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగ ప్రభావం పై వైద్య ఆరోగ్య, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ డా. విజయమహాలక్ష్మి విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లా మానసిక వైద్యాధికారి డా. రమణ మాట్లాడుతూ..టీనేజ్ వయస్సులో విద్యార్థులు ఎదుర్కొనే మానసిక సమస్యలు, వాటి లక్షణాలు, చికిత్స విధానాలను సవివరంగా వివరించారు. ప్రపంచవ్యాప్తంగా టీనేజర్లలో రోడ్డు ప్రమాదాలు, డిప్రెషన్ కారణమైన మరణాలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. మానసిక సమస్యలు, ఒత్తిడిని తట్టుకోలేక చాలామంది విద్యార్థులు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు, మొబైల్ అలవాటుకు, నిద్రలేమికి లోనవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏవైనా మానసిక ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ ఆసుపత్రిలోని మానసిక వైద్యులను లేదా టెలి మానస్ టోల్ ఫ్రీ 14416 నంబరును సంప్రదించాలన్నారు. ఎక్సైజ్ ఎస్సై దీపిక, మాట్లాడుతూ టీనేజ్ వయస్సులో మత్తుపదార్థాల వైపు మళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం తీవ్ర మానసిక సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిసినా గానీ వెంటనే 1908 కు ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా. రాహుల్ కుమార్, సూపర్వైజర్ గంగమణి, మంజూర్, ఆరోగ్య కార్యకర్త నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, పోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదినం
# ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**రాజంపేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఆమె దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట గ్రామ అధ్యక్షులు వెస్ట్ చంద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు జాకలి సుధాకర్ రెడ్డి, కోఆప్షన్ మాజీ మెంబర్ హైమద్ అలీ, మాజీ చైర్మన్ కటికె బాలాజీ, డైరెక్టర్ సాయిబాబా, శ్రీరామ్, సురేష్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు నందుల సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు తొడంగల్ సిద్ధరాములు, మొగిలిపల్లి రమేష్, జమీల్, దొబ్బల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెలిపిస్తే సేవ చేసి చూపిస్తా అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా

ఎలికట్ట సర్పంచ్ అభ్యర్థి బూరుగుల మానస సురేందర్



**కొండపాక డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి ):-**సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామ అభివృద్ధిని ఊహించని రీతిలో చేసి చూపిస్తా అని వెలికట్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి బూర్గుల మానస సురేంద్రరావు అన్నారు .నేను ప్రజల ఆశల్ని నెరవేర్చే దిశగా కట్టుబడి ఉన్నా. గ్రామంలో ఎక్కడ అభివృద్ధి ఆగిపోయిందో అక్కడి నుంచే మొదలు పెడతా. త్రాగునీళ్లు, రహదారులు, వీధిదీపాలు, స్వచ్ఛ గ్రామం %-% ప్రతి రంగంలో పని చేసి చూపిస్తా . ప్రజలు ఆదరిస్తే గ్రామాన్ని మార్పు దిశగా తీసుకెళ్తా. కలిసి నడిస్తేనే అభివృద్ధి సాధ్యం ప్రతి ఇంటి సమస్య వినడానికి సిద్ధంగా ఉన్నా.గ్రామం కోసం, ప్రజల కోసం, పారదర్శక పాలన కోసం%ఔ% మీ ఒక్కో ఓటు నాకు బలం. గెలిపిస్తే మాట తప్పకుండా పనిచేసి చూపిస్తా అని సర్పంచ్ అభ్యర్థి మానస ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

# వరి కొయ్యలు కాల్చొద్దని రైతులకు అవగాహన

– వెల్లికట్టలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన



**కొండపాక డిసెంబర్ 9( ప్రజా జ్యోతి):-** వరి కొయ్యలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని వరి కొయ్యలను భూమిలో కలియుతునడం వల్ల భూమికి బలం చేకూరుతుందని జిల్లా వ్యవసాయ అధికారి జె. స్వరూప రాణి అన్నారు. మంగళవారం కొండపాక మండలం వెల్లికట్ట గ్రామంలో ఆమె పర్యటించారు. వాసరి మధుసూధన్ వరి పొలంలో రైతులతో మాట్లాడుతూ, వరి కొయ్యలు కాల్చడం వల్ల భూమికి, రైతులకు కలిగే నష్టాలపై అవగాహన కలిపించారు. వరి కొయ్యలు కాల్చితే నేలలోని నత్రజని, ఫాస్ఫరస్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయని, పొలంలో ఉన్న పాములు, ఉడుములు, తొండలు వంటి జీవరాశులు నశించే ప్రమాదం ఉన్నదన్నారు. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు.వరి కొయ్యలను కాల్చకుండా కలియదున్నితే సేంద్రియ కర్బన శాతం పెరిగి 5 నుండి 10 శాతం దిగుబడులు పెరిగే అవకాశం ఉందని వివరించారు. దుక్కి సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డీకంపోజర్ చల్లితే రెండు వారాల్లో వరి కొయ్యల అవశేషాలు మురిగి పోషకాలుగా మారతాయని తెలిపారు. భూమి చౌడుబారడం కూడా తగ్గుతుందని చెప్పారు. ఎకరాకు టన్ను వరకు సహజ ఎరువు సిద్ధమవుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో %రాజు % రమ్యశ్రీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో మిడిదొడ్డి కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్





**మిడిదొడ్డి, డిసెంబర్ 9, (ప్రజాజ్యోతి) :** ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల చర్యల్లో భాగంగా మిడిదొడ్డి మండల కేంద్రంలో పోలీసులు మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మిరుదొడ్డి ఎస్సై సమత సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా శాంతి భద్రతల పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంచడం, అసామాజిక కార్యకలాపాలను అరికట్టడం, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడం లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ చేపట్టినట్లు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు నిర్భయంగా, నిశ్చింతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై సమత విజ్ఞప్తి చేశారు.


# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**నంగునూరు డిసెంబర్ 9ప్రజా జ్యోతి:-** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం నాడు మండల కేంద్రమైన నంగునూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్, ఇమ్రాన్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకు పోతోందని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బోజు రాములు, బడుగు సదానందం, పల్లపు భాను, శ్రీధర్, నగేశ్, నవీన్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మదే

– ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు
– కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు





**దుబ్బాక ప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)** డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేస్తూ తెలంగాణ ప్రకటించిన ఘనత సోనియాగాంధీకి దక్కిందని ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ అన్నారు. మంగళవారం రోజున సోనియాగాంధీ 79 వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఘనత సోనియాగాంధీ కె దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ముందుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చి తెలంగాణ ప్రజల కలలను సాకారం చేశారన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఆకుల భరత్,మట్ట కిషన్ రెడ్డి, మహమ్మద్ అజీజ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, నాయకులు బురాని శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ 20వ వార్డ్ ఇంచార్జ్ ఐరని సాయి తేజ గౌడ్, తాటిపల్లి బాలారెడ్డి,కిసరి శ్రీనివాస్ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్ష ఫలితమే పోరాటమే విజయ్ దివాస్

- ఉద్యమ ఫలితమే తెలంగాణ ఏర్పాటు
- డిసెంబర్ 9న రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగు
- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్
- పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు







**మెదక్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 09:** తుది దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడిన రోజు డిసెంబర్ 9 విజయ్ దివస్ అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ అన్నారు.మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విజయ్ దివస్ కార్యక్రమంలో భాగంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ ,పట్టణపార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేదర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. విజయానికి సూచికగా పింక్ బెలూన్లను ఎగురవేశారు..ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ , పట్టణపార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ. సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏండ్లయిందని చెప్పారు. నవంబర్ 29 దీక్ష దివాస్ లేకుంటే డిసెంబర్ 9 విజయ్ దివాస్ లేదని, డిసెంబర్ 9 లేకుంటే జూన్ 2 లేదని వెల్లడించారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. డిసెంబర్ 9నే 60 ఏండ్ల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వల్ల ఒక రూపం వచ్చిందని తెలిపారు. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును నేడు విజయ్ దివాస్ అని పేర్కొన్నారు. కేసీఆర్‌దీక్ష, తెలంగాణ పోరాటం, విద్యార్థుల త్యాగాలను ప్రజలకు, భవిష్యత్తు తరాలకు గుర్తుచేయాలని తెలిపారు. దీక్ష దివాస్ ఫలితంగా నేడు విజయ్ దేవస్ అని అన్నారు. కెసిఆర్ గారి పోరాటం దీక్ష దివాసులు చావు నోటి దగ్గర దాక వెళ్లి చివరి దశలో ఉండగా సంపన్న వర్గాల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 9 ప్రకటించారని చెప్పారు. కెసిఆర్ గారి ఆమరణ దీక్ష సంపన్న వర్గాల పోరాట ఫలితమే సంపూర్ణ కృషితో యావత్ ప్రపంచం పోరాడిన రోజు తెలంగాణ వచ్చిందని అన్నారు. ఈ తెలంగాణ పోరాటంలో ఎందరో విద్యార్థులు అమరులయ్యారని వారిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కొట్టాల విశ్వం ఆర్కే శ్రీనివాస్ జయరాజ్, మాయ మల్లేశం, సోహెల్,నాయకులు కిష్టయ్య, మోచి. కిషన్, గట్టేష్, నగేష్, మహమ్మద్ హుస్సేన్,జుబెర్ అహ్మద్,శ్రీకాంత్,సంతోష్, నరేష్, లక్ష్మీనారాయణ, మధు, శంకర్, ఇస్మాయిల్, రామచంద్రారెడ్డి, యాదగిరి, లక్ష్మణ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి



- కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన డిఆర్ఓ భుజంగరావు అదనపు ఎస్పీ మహేందర్
- జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించిన జిల్లా అధికారులు సిబ్బంది
- రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ







**మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 09:** ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందనిడిఆర్ఓ భుజంగరావు పేర్కొన్నారు. మెదక్ జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ అవతరణ ఉత్సవం పురస్కరించుకొని రోడ్లు భవనాల శాఖ ఘనంగా ఏర్పాటు చేసింది. ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు లి10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని. తెలంగాణ అమరవీరుల త్యాగాలను కొనియాడుతూ, తెలంగాణ తల్లి యొక్క గొప్పదనాన్ని సుదీర్ఘంగా వివరించారు. అదనపు ఎస్పీ మహేందర్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు. .కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం, ఏర్పాటు చేయడంతో వివిధ పనులపై అక్కడికి వెళ్లే ప్రజలను ఆకట్టుకుంటుంది.హాఅని చెప్పారు. అంతకుముం దు జయ జయహే తెలంగాణ గీతాన్ని జిల్లా అధికారులు సిబ్బంది ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వేణు, డి.ఈ టెక్నికల్ కరుణ, ఏ డబ్ల్యు. ఈ అరుణ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, పరిపాలన అధికారి యూనస్, వివిధ శాఖల అధికారులు, , కలెక్టరేట్ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

### బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**మనోహరాబాద్, డిసెంబర్ 09 ( ప్రజాజ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నూకల రాము యాదవ్ ను గెలిపించండి. మంగళవారం, నూకల రాము యాదవ్ మాట్లాడుతూ గ్రామానికి ఆదర్శంగా ఉంటూ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి సమస్యలు పరిష్కరిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించుకోండి అని ప్రజలకు అయినా సూచించారు. గ్రామ సమస్యలే నా సమస్యగా అర్హులైన నిరుపేదలకు అండగా ఉంటా నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తానని రాము యాదవ్ తెలిపారు.

### కత్తెర గుర్తుకు ఓటు వేయండి

# గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

– అబద్ధాలు నమ్మకండి ప్రజలారా ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి గ్రామాభివృద్ధి మనది



**మనోహరాబాద్, డిసెంబర్ 08 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి నూకల సాయిరాం గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సాయిరాం అన్నారు. కొందరు వ్యక్తులు అబద్ధాలు ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి అబద్ధాలు ప్రజలు నమ్మవద్దని మంగళవారం, కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం అన్నారు. యువత అభివృద్ధికి తోడ్పడాలని మహిళలు ముందుండి సహకరిస్తే గ్రామ సమస్యలు తీరుస్తానని నూకల సాయిరాం తెలిపారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి: రాజి రెడ్డి



**హత్నూర డిసెంబర్ 9 ప్రజాజ్యోతి.** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిన ఆవుల రాజిరెడ్డి గారు మంగళవారం నాడు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఆయన దౌల్తాబాద్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినా కొన్యాల వెంకటేశం గారిని సర్పంచిగా అదేవిధంగా వార్డ్ మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు. వచ్చే బతుకమ్మ పండుగ లోపు బతుకమ్మ ఘాటును నిర్మిస్తామని ఆయన తెలియజేశారు. తన సొంత ఊరి కంటే కూడా దౌల్తాబాద్ గ్రామానికే ఎక్కువ ఇండ్లు మంజూరు చేశామన్నారు. కొన్యాల వెంకటేశంను సర్పంచ్ గా గెలిపిస్తే దౌల్తాబాద్ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.

### ప్రతి పంచాయతీలో

# గులాబీ జెండా ఏగరాలి

సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో
మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి



**పాపన్నపేట మెదక్ (ప్రజాజ్యోతి)** ప్రతి గ్రామ పంచాయతీ పై గులాబీ జెండా ఎగిరేలా సైనికుల్లా కార్యకర్తలకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ప్రజలను కోరారు. పాపన్నపేట మండలంలోని గాందారిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తరపున మంగళవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. వీరితోపాటు మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థి

# భూదేవిని ఆశీర్వదించండి



**హవెలి ఘన్‌పూర్ (ప్రజాజ్యోతి ) డిసెంబర్ 09:** కూచన్ పల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ బల పరచిన అభ్యర్థి లింగాల భూదేవి ని ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ స్పష్టం చేశారు. మంగళవారం అభ్యర్థి తరపున ముమ్మర ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్ తో పాటు మాజీ సర్పంచ్ లు శేరి మహేందర్ రెడ్డి, జెండాకాడి దేవ గౌడ్, చినురి రాంరెడ్డి, దమ్ము వెంకటేష్ గౌడ్, ఎసిరెడ్డి, అదిల్, సంతోష్, రాంరెడ్డి, పందరి గౌడ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగన్నపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్న పల్లి గ్రామంలో అధికారికంగా ఆర్వో యదయ్య ఆధ్వర్యంలో స్థానిక సర్పంచిగా ఎన్నిక పత్రాన్ని జారీ చేయడం జరిగింది. సర్పంచి పంది మోటి కిష్టమ్మ,ఉప సర్పంచ్ కొడంగంటి యాదమ్మ మొదటి వార్డు నెంబర్ ఆలకుంట లక్ష్మి,రెండవ వార్డ్ నెంబర్ జరపాటి స్వామి, మూడవ వార్డ్ నెంబర్ జరపాటి లక్ష్మమ్మ, నాలుగవ వార్డ్ నెంబర్ పంది మోటి పద్మమ్మ, ఐదవ వాడు నెంబర్ కొడంగంటి యాదమ్మ, ఆరవ వార్డు నెంబర్ పందిమోటి రమేష్,ఏడవ వార్డ్ నెంబర్ ఎరుకల వెంకటయ్య,ఎనిమిదవ వార్డ్ నెంబర్ లాలయ్య వీరిని గ్రామ అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పంచాయతీ సెక్రెటరీ శీను పంది మోటి తిరుపతయ్య, జరుపటి రమేష్,కొడంగంటి ఆంజనేయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు





**బోయిన్ పల్లి, డిసెంబర్ 9.(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహా నాయకురాలు,యూపీఏ ఛైర్ పర్సన్ గా,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తానన్న మాటను మాట తప్పకుండా, మడమ తిప్పకుండా తన పార్టీ 2 తెలుగు రాష్ట్రాలలో నష్టపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజలను గౌరవించి, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహానేత సోనియమ్మ అని, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, ఈ దేశానికి వారు చేయాల్సిన సేవలు ఇంకా ఉన్నాయని, సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని బహుమతిగా ఇచ్చారని, సోనియా గాంధీ సూచనల మేరకు, వారి మార్గదర్శకత్వంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, వారి స్ఫూర్తితోనే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ యాదవ్,సంకి రవీందర్, బల్వంత్ రెడ్డి, మారుతి, మహేష్, సత్యనారాయణ, సాంబశివ,వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్,నాగినేని సరిత, భవానీ, గోమతి,స్వాతి మరియు అన్ని వార్డుల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆత్మగౌరవ వేడుకలు



- దీక్ష విజయ దివస్
- తెలంగాణ ప్రజల త్యాగాల ప్రతీక
- స్వరాష్ట్ర సాధనకు శ్రీకారం చుట్టిన రోజు
- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజల అస్తిత్వ పోరాటానికి నాంది పలికిన చారిత్రాత్మక రోజు:దీక్ష విజయ దివస్:ను పరిగి పట్టణంలో మంగళవారం ఎంతో ఉత్సాహం, భావోద్వేగాలతో నిర్వహించారు. స్వరాష్ట్రం కోసం ఉద్యమ నాయకుడు కేసీఆర్ 2009లో చేపట్టిన 11 రోజుల ఆమరణ దీక్ష, ఢిల్లీలోని అధికార వర్గాలను కదిలించి, తెలంగాణ ఆవిర్భావానికి తొలి వెలుగులు చూపిన ఘట్టంగా చరిత్రలో నిలిచింది. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి, తెలంగాణ సాధనలో చేసిన త్యాగాలను గుర్తుచేశారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ ప్రజల్లో తీసుకో రావాలని అన్నారు. తెలంగాణ స్వప్నం కోసం వేలాది మంది విద్యార్థులు, మహిళలు, కార్మికులు, రైతులు చేసిన పోరాటాన్ని స్ఫూర్తి గా తీసుకొని వచ్చిన తెలంగాణను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన చెప్పారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్ష తెలంగాణ చరిత్రలో యుగాంతక ఘట్టమని, ఈ రోజును మన ఉనికిని గుర్తు చేసే "ఆత్మగౌరవ దినం"గా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాక్ రవికుమార్, బలాల,ఆసిఫ్, ఆనం నరేష్, కుర్షిద్ అలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

- మీ అందరి సహకారంతో సర్పంచ్‌గా గెలిపించండి
- గ్రామ ప్రజలకు సేవకుడిగా పని చేస్తా
- సంకిరెడ్డి పల్లి సర్పంచ్ అభ్యర్థి చరణ్ నాయక్





**తాండూరు డిసెంబర్ 9 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం సంకిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ చరణ్ నాయక్ స్థానిక ఓటర్లను కోరారు. మంగళవారం రోజు పలువురు గ్రామ పెద్దలు, మహిళలు యువకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తనకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓ సాధారణమైన వ్యక్తిగా అందరికీ ఆప్తుడిగా మీతో ఎల్లవేళలా ఉంటానని చెప్పారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీ పరిధిలోని రెండు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక సేవకుడిగా గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని కూడ అరులైన ప్రజలకు అందే విధంగా తన వంతుగా ముందుండి పని చేస్తానని చెప్పారు. గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకొని ఒక ప్రణాళిక బద్ధంగా రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, పలువురు నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి





**తాండూరు డిసెంబర్ 9 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీని నమ్మి మరో సారి గ్రామపంచాయతీ ఎన్నికలలో మోసపోవద్దని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం రోజు పెద్దేముల్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తరపున జరిగిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దేముల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగాబీఆర్ఎస్ పార్టీ బలపరిచిన డివై చిన్న నర్సింలుకు ఓటు వేసి అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు 6 గ్యారంటీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుకోలేకపో యిందని చెప్పారు. గద్దెనెక్కి రెండు సంవత్సరాలకు పైగా అయినా కూడ ప్రజలను మోసం చేస్తు కాలయాపన చేస్తుందన్నారు. మళ్ళీ ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరు గుతున్న క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఒకసారి మోసపోయిన ప్రజలు రెండెండ్లుగా గోస పడుతు న్నారని చెప్పారు. మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తుంద న్నారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**బోయిన్ పల్లి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల ఆశయాల మేరకు ప్రకటించి ఆ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం న్యూ బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన ప్రతాప్, స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు అర్పించి, అనంతరం సోనియా గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఎన్నో దశాబ్దాల ఆకాంక్షను గౌరవించి, సోనియా గాంధీ డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేశారు. అందుకే ఆమెను తెలంగాణకు తల్లిగా గౌరవిస్తాం అని అన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, శశిరాజ్ యాదవ్, సాయిబాబా యాదవ్, వర ప్రసాద్, ముకేశ్ యాదవ్, సురేష్, యాదగిరి, చోటు, మౌలా, టెంట్ రాజు, యాదగిరి యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా గెలిస్తే మీ అందరికీ సేవకుడిగా పని చేస్తా

- జినుగుర్తి గ్రామాన్ని విముక్తి చేసేందుకు కత్తెర గుర్తుకు ఓటు వేయండి
- సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి నర్సిములు



**తాండూరు డిసెంబర్ 9 ప్రజాజ్యోతి :** జినుగుర్తి సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామ ప్రజలకు ఒక సేవకుడిగా పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఉప్పరి నర్సింలు స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నర్సింలు, స్థానిక నాయకుడు జగన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నమ్మకమైన వ్యక్తిగా అందరికీ ఆప్తుడిగా ఉంటూ గ్రామ అభివృద్దే దేయంగా పని చేస్తామని చెప్పారు. ఇన్నాళ్లపాటు గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పలు కాలనీలలో అభివృద్ధికి నోచుకోక పూర్తిగా అద్వాన్న స్థితిలోకి మారిందని చెప్పారు. మాపైన నమ్మకంతో మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎవరని మాయ మాటలు చెప్పినా కూడ మోసపోవద్దని చెప్పారు. ఇప్పుడు మోసపోతే ఐదేళ్ల వరకు అదే గోస పడుతుందని గ్రామ ప్రజలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ మెరిసిన లార్డ్స్ స్కూల్ విద్యార్థులు....



**బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** కరాటే పోటీలలో 20 మంది గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వకారణమని బడంగ్పేట్ లార్డ్స్ స్కూల్ ఆఫ్ గ్రూప్ సంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప ,వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఇసీకో కరాటే ఛాంపియన్ లీగ్ 2025 తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఇండియన్ చోట కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే లీగ్ లో తమ స్కూలుకు చెందిన 20 మంది విద్యార్థులకు గోల్డ్ మెడలు, మరో 30 మంది విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకొని విజేతలుగా నిలిచాతన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కరాటే విద్యార్థులకు, విద్యార్థినీలకు ఎంతో ముఖ్యమని ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఇదేవిధంగా విద్యార్థులు వివిధ రకాల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. లార్డ్స్ స్కూల్ గ్రూప్ సంస్థలు విద్యతోపాటు క్రీడలు, కరాటే , డాన్స్ లాంటి వివిధ రకాల క్రీడలను కల్పిస్తూ విద్యార్థులను ఉల్లాసంగా ఉత్సాహంగా ఆరోగ్యవంతంగా తయారు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్, ప్రిన్సిపాల్ సంతోష్, ఇంచార్జ్ రేఖ సాగర్ మరియు ఆధ్యాపక బృందం కరాటే విజేతలను అభినందించారు.

## ఘనంగా సోనియా గాంధీ వేడుకలు....



**బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియాగాంధీదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బడంగ్ పేట్ కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ ని కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉన్న తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత శ్రీమతి సోనియా గాంధీకే దక్కిందన్నారు. త్యాగానికి మారుపేరు శ్రీమతి సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, క్యారగరి శ్రీధర్, బొల్లపల్లి కుమార్, అమృత నాయుడు, టేకుల సుధాకర్ రెడ్డి, సూర్ణగంటి విజయ్, గిరి ముదిరాజ్, ధనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విజయ్ దివస్ సందర్భంగా అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం







**బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11 రోజులు అమర నిరాహార దీక్ష చేసిన కేసీఆర్ త్యాగం మరువలేనిది అని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్–జిల్లెలగూడ ప్రాంతంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడినుంచి పాదయాత్రగా చందన చెరువు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేశారు. గులాబీ రంగు బెలూన్లను గాల్లోకి వదిలారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం కేసీఆర్ గారు చేపట్టిన 11 రోజుల దీక్ష ఫలితంగానే 2009 డిసెంబర్ 9న కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేశారు. ఆ చారిత్రాత్మక రోజును తెలంగాణ ప్రజలంతా విజయ దివస్‌గా జరుపుకుంటున్నారు" అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన కేసీఆర్ త్యాగాన్ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరం. నిజం తెలిసి మాట్లాడితే మంచిదన్నారు. కేంద్ర హోంమంత్రి చిదంబరం గారు కేసీఆర్ గారికి ప్రత్యక్షంగా ఫోన్ చేసి 'దీక్ష విరమించండి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన విడుదల చేయబోతున్నాము' అని చెప్పిన తర్వాతినే దీక్ష విరమించారు." అని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోంది ఎద్దే వేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాముడి రాంరెడ్డి, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, బీరప్ప,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని అందరూ ప్రశ్నించినప్పుడే అభివృద్ధి







యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్లకార్డ్స్ ప్రదర్శన

**హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో మంగళవారం ఖైరతాబాద్ చౌరస్తాలో వివిధ నినాదాలతో కూడిన ప్లకార్డ్స్ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. వాహనదారుల దగ్గరికి వెళ్లి వారికీ అవినీతి రహిత సమాజంపై ఏలా ప్రశ్నించాలి అనే అంశాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ అవినీతి అనేది రోజురోజుకు వటవృక్షంలా పెరిగిపోతుందని అన్నారు. పారదర్శకత, మంచి పాలన కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అవినీతిని నిర్మూలించేందుకు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. తమ సంస్థ నుంచి కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం ద్వారా నిరంతరం ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, మహిళ అధ్యక్షురాలు గీత, కార్యదర్శి స్వప్న, కొమటి రమేష్ బాబు, బత్తిని రాజేశ్, వంశీకృష్ణ, ఎల్. రాజేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా భవన్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ నాయకత్వం రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ



కార్యకర్తలు నినాదాలు చేశారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష సోనియా గాంధీ నెరవేర్చారు.కరీంనగర్ లో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారు. ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది.తెలంగాణ అభివృద్ధి అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యంతో సాధ్యం అవుతుంది.భారత్ జోడో రాహుల్ గాంధీ మార్గదర్శకులు అయ్యారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు.

## సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం 21వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి,4వ వార్డులో చెరువు కట్ట పోచమ్మ ఆలయం దగ్గర 4 లక్షల తో సీసీ రోడ్డు



నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్.అంతకుముందు వార్డు అభివృద్ధి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య స్వగృహం లో ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ స్థానిక మాజీ కౌన్సిలర్ అల్లే గంగసాగర్,క్యాదసు నవీన్,డిఈ ఆనంద్, ఏఈ అనిల్,నాయకులు నర్సన్న ,క్యాదసు నాగయ్యా,బాలే శంకర్ ,చెట్పల్లి సుధాకర్ దుమాల రాజ్ కుమార్,టీపీవో శ్రీకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పట్టణ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల శిక్షణ, పాఠశాలల్లో విద్యా కార్యక్రమాలను పరిశీలించిన డీఈఓ కె. రాము

బీర్ పూర్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతలో భాగంగా, బీర్ పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి (డీఈఓ) కె. రాము మంగళవారం సందర్శించారు. శిక్షణ కార్యక్రమం పురోగతిని, అక్కడ చేసిన ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, డీఈఓ పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్



బీర్ పూర్, పీఎం శ్రీ ఎంపీపీఎస్ బీర్ పూర్ మరియు కేజీబీవీ తుంగూర్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా, ఆయా పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, నూతనంగా ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు విధానం, కిచెన్ గార్డెన్ నిర్వహణ, ఫౌండేషనల్ లిటరసీ సర్వే, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం) కార్యక్రమాలు, మరియు లైబ్రరీ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ ల అమలు తీరును డీఈఓ దగ్గరుండి పరిశీలించారు. కార్యక్రమాల అమలుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాధికారితో పాటు బీర్ పూర్ మండల ఎంపీడీవో భీమేష్, మండల విద్యాధికారి ఎస్. నాగభూషణం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, శిక్షణ పొందుతున్న ట్రేనీలు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పి సురేష్ పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణంలో ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు.

జగిత్యాల టౌన్,డిసెంబర్ 09,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లో విజయ్ దివస్ సందర్భంగా కొత్త బస్టాండ్ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, గులాబీ బెలూన్లు గాలిలోకి వదిలి, తైసీల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజుల ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడింది తెలంగాణ ప్రజల ఆకాంక్ష సహకారానికి తొలి అడుగుపడ్డ చారిత్రకమైన రోజు డిసెంబర్ 9 అని అన్నారు.తెలంగాణ తల్లిని మార్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెట్టిన విగ్రహం కాంగ్రెస్ పార్టీ తల్లే బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గాంధీ భవన్ కు సకాల మర్యాదలతో గాంధీ భవన్ కు సాగనంపుతాం రాష్ట్రం ఏర్పాటు వల్లనే ఇవాళ పిసిసి, సీఎం అవకాశం వచ్చాయి తెలంగాణ ను వ్యతిరేకించిన వ్యక్తే సీఎం కావడం రాష్ట్ర దురదృష్టం. ఆరు గ్యారంటీ లలో అబద్దాలు తప్ప



అమలు అయ్యింది ఏది లేదు.ఆసరా పెంపు లేదు, మహిళా లక్ష్మి, స్కూటీ లు, మంచి రోజులు పూర్తయినా తులం బంగారం ఊసేలేదు. విద్యా వైద్యం పేదలకు అందేలా కృషి చేసిన మహానేత మాజీ సిఎం కేసీఆర్ ఉద్యమంతో రాష్ట్ర సాధనకు తొలి అడుగు పడిన రోజు డిసెంబర్ 9. కేసీఆర్ వల్లనే రాష్ట్ర సాధన సాధ్యం అయ్యింది.తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే పట్టుదలతో దీక్షను ప్రారంభించారు. నవంబర్ 29 న ఆమరణ దీక్ష ప్రారంభించి, డిసెంబర్ 9 ప్రకటన తో ముగించారు.బలి దేవత అన్న వ్యక్తే, అదే పార్టీలో చేరి,సీఎం అయ్యక బలి దేవత కే భజన చేస్తున్నాడు.తన ఊపిరి ఆగిన సరే, నాలుగు కోట్ల ప్రజలు స్వేచ్ఛ వాయువులతో ఊపిరి పీల్చుకోవాలని తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా దీక్ష పునినా వ్యక్తి కేసీఆర్ ఉద్యమ పటిమ,అమరుల త్యాగ ఫలం, విద్యార్థి,



నిరుద్యోగ,యువత సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే తెలంగాణ రాష్ట్రం కళ సాకరం అయ్యింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సమిండ్ల శ్రీనివాస్,శివ కేసరి బాబు,జగిత్యాల ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళెం మల్లేశం ప్రశాంత్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టౌన్ 2, 3 పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్ , డిసెంబర్ 09, ప్రజాజ్యోతి
జగిత్యాల లో రానున్న రోజులలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కొరకై జగిత్యాల పట్టణం లో గల జగిత్యాల టౌన్ 2 , 3 సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఈ క్రింది ఏరియా లలో విద్యుత్ నిలిపివేయబడును జగిత్యాల పట్టణములో 11 కేవి ఫీడర్ లోని వాణి నగర్ ఫీడర్ పై విద్యుత్ సరఫరా 2025 డిసెంబర్ 10 బుధవారం రోజున సమయం ఉదయం 9:30 నుండి 11:30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయ బడును. జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని వాణి నగర్,బీట్ చౌరస్తా నటరాజ్ చౌరస్తా,తులసి నగర్,గీత విద్యాలయం, ఎల్ ఎల్ గార్డెన్ ఏరియాలో 11 కేవి వాణి నగర్ ఫీడర్ పైన చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అలాగే 9 :00 నుండి 11:00 గంటల వరకు 11 కెవి టవర్ ఫీడర్ పై చెట్ల కొమ్మల తీసివేసే కారణముగా ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ఏరియా, శంకులపల్లి, బీరయ్య గుడి ఏరియా, శివ వీధి, నవత ట్రాన్స్పోర్ట్ ఏరియాలలో విద్యుత్ సరఫరా అంతరాయం



ఏరియా, పోచమ్మ వాడ, హనుమాన్ వాడ, కొత్తవాడ, నాగులమ్మ గుడి, నాయుడు చౌరస్తా ఏరియా, గంజ్ ఏరియా, హజార్ మైల, ఖాజీపుర, ఉస్మాన్పురా, వంజరి వాడ, టవర్ సర్కిల్ ఏరియా,లడ్డు ఖాజా హోటల్ ఏర్పడుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరు అని కె గంగారం డివిజనల్ ఇంజినీర్ విద్యుత్ శాఖ జగిత్యాల వారు తెలిపారు.ఖ

## శాంతిభద్రతల పర్యవేక్షణకు పోలీసుల కవాతు

### ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపించాలి
### జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దామెర సుధాకర్

బీర్ పూర్, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):
గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు భద్రతపై పూర్తి భరోసా కల్పించేందుకు, నిర్భయ వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించేందుకు బీర్ పూర్ మండలంలో పోలీసులు భారీ ఎత్తున శాంతి కవాతు ను మంగళవారం నిర్వహించారు. జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్






(సీఐ) దామెర సుధాకర్ ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల కేంద్రంలోనిహొతెలంగాణ తల్లి విగ్రహం నుండి శాంతి స్థూపం వరకు ప్రధాన వీధుల గుండా, ఆ తర్వాత తుంగూరు గ్రామంలోని ముఖ్య కూడళ్లలో పోలీసులు కవాతు నిర్వహించారు. శాంతి కవాతులో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బీర్ పూర్ ఎస్సై రాజు, జగిత్యాల రూరల్ ఎస్సై ఉమాసాగర్, రాయికల్ ఎస్సై సుధీర్ రావు, సారంగాపూర్ ఎస్సై గీత మరియు ఇతర సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు ఎన్నికల పట్ల ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వారిలో చైతన్యం నింపారు. శాంతి కవాతు ముగింపులో, పోలీసులు స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి, పోలింగ్ రోజున పౌరులు పాటించవలసిన నియమాలు మరియు బాధ్యతల గురించి వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ప్రజలను కోరారు.

# బీసీ హక్కుల సాధన కై ఛలో ఢిల్లీ

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి )
బీసీ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈనెల 10,11,12 తేదీల్లో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా, కార్యక్రమం లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు, హక్కులు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి నేతృత్వంలో బీసీలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈరోజు ఉమ్మడి జిల్లా నుంచి బీసీ సంఘం నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో, విద్యా,ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీల బతుకులు మారుతాయి అన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ బిల్లును ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చకు తీసుకురావాలని అందుకు కాంగ్రెస్ ఎంపీలు బిల్లుపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ బిల్లును 9%ష్ట్ర% షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కొన్ని సంవత్సరాలు గా పోరాడుతున్న బీసీలకు వారి న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు శ్రీమన్నారాయణ,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఆధ్యక్షురాలు గుంటి స్వరూప,రాజేందర్, బీసీ సంఘము నాయకులు ఉన్నారు.

# నాగయ్యపల్లి లో సర్పంచ్ అభ్యర్థి చింతపంటి మల్లేశం ప్రచారం లో ముందంజ,

వేములవాడ డిసెంబర్ 9:
నాగయ్యపల్లి సర్పంచ్ అభ్యర్థి చింతపంటి మల్లేశం గ్రామంలోని కులసంఘము నాయకులను గ్రామంలో పెద్దలను ఇంటి ఇంటి కి తిరిగి కలిశారు తను ఎలాంటి వాడినో మీకు అందరికి తెలుసు అని ఎల్లవేళలా మీ అందరికి అందుబాటులో ఉండేవాడినని మీకు ఏ కష్టంవచ్చిన తోడుగా ఉంటానని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు అన్నిటిని మీకు వచ్చేలా సక్రమంగా న్యాయం అందరికి అందేంలచూస్తాను అని హామీ ఇచ్చారు మార్కెట్ చైర్మన్ రొండిరాజు మాట్లాడుచు గతంలో నేను మీ గ్రామంసర్పంచ్ గా ఎన్ని సేవలుచేశానని మీఅందరికితెలుసు అని మీఅందరిఅభిమానం తోనే ఎదిగాను అని మీ అందరి అదార



అభిమానాలు ఎల్లపుడు నా పైన ఉండాలి అని నేను బల పరిస్తున్న అభ్యర్థి చింతపంటి మల్లేశం ను బ్యాట్ గుర్తుకు ఓట్ వేసి గెలిపించాలని చెప్పారు ఇట్టి కార్యక్రమం లో గ్రామంలో వుండే పెద్దలు పాల్గొన్నారు

## సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఆర్మ్డ్ రిజెర్వ్డ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,గంగారాజు

వేములవాడ డిసెంబర్, 9:
తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లు మంగళవారం ఉదయం నాంపెల్లి గ్రామానికి చెందిన రమేష్ , వయసు 49 అనే వ్యక్తి తిప్పపూర్ బస్టాండ్ వద్ద హార్ట్ ఎటాక్ తో కుప్పకూలగా అక్కడే విధులలో ఉన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్, గంగారాజు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో రమేష్ ప్రాణాలతో బయటపడ్డారు.సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ శ్రీనివాస్,గంగారాజు లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.



## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలలో అవకతవకలు విచారణ జరపాలంటూ బిజెపి నాయకుడు మీసా శంకర్ డిమాండ్

ముస్తాబాద్,డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకుడు మీసా శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దాదాపు పది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం భూమిలేని స్థానిక నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించిందని, అయితే ఆర్థిక సమస్యల కారణంగా చాలా మంది ఇళ్లు నిర్మించుకోలేకపోయారని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ఎక్కడి నుంచో వచ్చిన స్థానికేతరులు పట్టాలు లేకుండానే అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని ఆరోపించారు.ఈ అక్రమ నిర్మాణాలకు గ్రామపంచాయతీ సిబ్బంది డబ్బులు తీసుకుని సహకరించడం అత్యంత అన్యాయమని మీసా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుని, అసలు హక్కుదారులైన నిరుపేదలకు స్థలాలు తిరిగి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ సెక్రటరీని ప్రశ్నించగా, ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాల విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి



ఫిర్యాదు తమ దృష్టికి రాలేదని, ఎవరైనా కంప్లైంట్ ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని చెప్పారు.

## తుది దశ తెలంగాణ ఉద్యమ రోజు డిసెంబర్ 9

వేములవాడ డిసెంబర్ 9: ప్రజాజ్యోతి
సబ్బండ వర్గాల పోరాటం, అమరుల త్యాగం, కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారం బిస్తున్నట్లు ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16యేండ్లు అయినా సందర్భంగా నవంబర్ 29 దీక్షా దివస్లేకపోతే డిసెంబర్



9 లేదు,జూన్ 2లేదు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు గారి ఆదేశాల మేరకు పార్టీ నిరయించిన క్రమంలో వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆద్యరంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం మరియు అంబేద్కర్ పూలమాలలు వేసి యాచకులకు పండ్లు పంపిణీ చేశారు

# పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

- ప్రతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వోలు బాధ్యత వహించాలి

- చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ లు ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కరరెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు తల్లి వంటిది సోనియమ్మ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించనిదగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్ లకావత్ సైదులు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, భానోత్ రాజు, బిక్షపతి రాథోడ్, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చిన్నారావు, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్, శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారని, రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారని, 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారన్నారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు 2004, 2009 కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుందని ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ.సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు అని అన్నారు .రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో ఇటాలియన్ యాసతో హిందీ మాట్లాడిన సోనియా, అనతికాలంలోనే భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారని, వయసు, ఆరోగ్య కారణాల దృష్ట్యా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా గాంధీ, ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నట్టు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్‌కు మార్గనిర్దేశం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సోనియమ్మ కృషిని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె పుట్టిన రోజును తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం శుభపరిణామం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మూడుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు, భూక్యా సురేష్ నాయక్, కిషోర్, హరి నాయక్, పర్వత శ్రీనివాస్, సంగయ్య, లింగాల రవికుమార్, కిషన్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు, పుల్లారావు, తూములూరి లక్ష్మీ నరసింహారావు, యశ్వంత్, యాసిన్మహమూద్, ఏపూరి మల్లిఖార్జునరావు, గుమ్మా రోశయ్య, కావేటి నారాయణ, రమణ, ఫరీద్ ఖాద్రి, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ, నీలవేణి, దామా స్వరూప, చంద్రిక, సుగుణ రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 79వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో జెకె కాలనీలోని కార్మికవాడల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం జన్మదిన కేకును కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, చోటి బీ, సీత, అనిత, మాణిక్యమ్మ, లావణ్య, విజయలక్ష్మి, సుగుణ, సాంబలక్ష్మి, సన, సోని, శైను తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్ల తో ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. రైస్ మిల్లులు అందజేసిన బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 పంటకు సంబంధించి డిసెంబర్ 8 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 12 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి 1,07,676 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 95 వేల 100 మెట్రిక్ టన్నులు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 12 వేల 576 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ, బ్యాంక్ గ్యారంటీపై అదనపు కలెక్టర్ సమీక్షించి, వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని, పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

- సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు

- జిల్లా కలెక్టర్‌తో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించు 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 1582 బృందాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, సిపిఓ ఏ.శ్రీనివాస్, డివైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, ఈ.డి.ఎం.దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చేందుకు దీక్షా దివాస్ కీలకం

**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రం వచ్చేందుకు దీక్షా దివాస్ కీలకమని, కెసిఆర్ దీక్ష చేపట్టడంతో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హెూంశాఖ మంత్రి చిదంబరంతో రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తెలిపారు. మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, కెసిఆర్ దీక్ష లేకపోతే రాష్ట్ర ప్రకటన, రాష్ట్ర ఏర్పాటు లేదన్నారు. ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కడే 4 కోట్ల మంది ప్రజలను ఏకం చేశాడని, రాష్ట్రం కోసం ఎంతో కష్టపడ్డారని, వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం యువతకు రాష్ట్ర ఆవిర్భావం గురించి తెలియాల్సి ఉందని, కెసిఆర్ ఏ విధంగా దీక్ష చేశాడో తెలియాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ప్రజల వద్దకు వెళ్లి 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను అమలు చేశారని ఓట్లు అడిగే పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతోనే అభ్యర్థులనూ ఇబ్బందులు గురిచేయడం జరుగుతుందని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ శ్రేణులు కంకణబద్ధులై పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 100కు పైగా గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, సీనియర్ నాయకుడు సిలివేరు సత్యనారాయణ, మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, వాంకుడోత్ తార, టిబిజికెఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, జాఫర్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డి అభ్యర్థులను గెలిపించండి





**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు లు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని బోజ్జాయిగూడెం, మొండితోగు, రొంపేడు, కొమ్ముగూడెం, కోమరారం, మాణిక్యారం, పోలారం, పోచారం, మామిడిగూడెం లలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన అభ్యర్థులు, మసివాగులో స్వతంత్ర అభ్యర్థికి తమ పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, గిట్టుబాటు ధరలు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ పింఛన్లు, నిరుద్యోగ భృతి, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం లాంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. గత 40 ఏళ్లుగా తమ పార్టీ ఆదివాసి, గిరిజన, పేదల సమస్యలపై పోరాడుతుందని, ప్రజలకు భూములు సాధించి పెట్టిందని, పట్టాల సాధన కోసం పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. 40 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో దొరన్న, ఎల్లన్న, బాటన్న, కాచనపల్లి అమరులు, లింగన్న, పాషన్న, బోర్ర వీరస్వామి, బొర్ర ముత్తయ్య, పగడాల వెంకన్న, చీమల నరసన్న, చింత పంతులు, ఎల్వి, కోడి శ్రీరాములు పోరు బాటలో తమ జీవితాన్ని ప్రజల కోసం అర్పించారని కొనియాడారు. తమ పార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు తోడ్పడే పథకాల కోసం నిజాయితీగా పనిచేశారని, గ్రామాల్లో రోడ్లు, కరెంట్, పక్కా గృహాలు, వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే పథకాల అమలుకు కృషి చేశారని తెలిపారు. చిన్న పదవులకే వ్యక్తిగత ఆస్తులు పెంచుకొని స్వార్థపరులుగా మారి తమ అవసరాల కోసం నమ్మి ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచి పార్టీలను తేలిగ్గా మారుతున్న పరిస్థితి నెలకొందని, తమ పదవులను రాజకీయాలను వ్యాపారంగా మారుస్తున్న సంస్కృతిని తిప్పి కొట్టాలని కోరారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నీ ఓడించేందుకు కుట్రలు, కుయుక్తులతో పాటు అధికారాన్ని వినియోగించి నిర్బంధాన్ని అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి వారి కోసం నిరంతరం కృషి చేసే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థులు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె సీతారామయ్య, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, నాయకులు మోకాళ్ళ రమేష్, ఎండి రాసుద్దీన్, యదళ్లపల్లి సత్యం, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 09(ప్రజా జ్యోతి )**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా నూతన కమిటీ, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం సూరారంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా త ృతీయ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పాల్గొన్న 124 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికున్న జిల్లా కమిటీని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ప్రకటించారు. ఫెడరేషన్ జిల్లా




అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్, మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు, కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా బాల్ రాజ్ పటేల్, కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు. రెండేళ్ల కాలానికి గానూ ఎన్నికైన ఈ కమిటీకి రాష్ట్ర నాయకులు అభినందనలు తెలిపారు.

### భారత్‌లో రూ. 1.5లక్షల
# కోట్లు పెట్టుబడి

**మొదటిపేజీ తరువాయి..**
థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ ఆపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు. 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం,

# పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### స్థానిక ఎన్నికలపై పీఓలు, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం :ఆర్డీఓ పార్థసింహారెడ్డి

**ఎల్లారెడ్డి, డిసెంబర్- 9 (ప్రజా జ్యోతి )**
గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిశ్శబ్దతతో నిర్వహించడం ప్రతి ఎన్నికల సిబ్బంది





బాధ్యత అని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలకు తావు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు విధుల్లో నిస్పక్షికత, టాలెంట్ బాక్సులు నిర్వహణ బ్యాలెన్స్ ఓటింగ్ పద్ధతులపై పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ ఎలాంటి అంతరాయం లేకుండా ఎన్నికలు విజయవంతం నిర్వహించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది తమ పాత్ర ఎంత ముఖ్యమో గ్రహించి శిక్షణలో నేర్చుకున్న ప్రతి దాన్ని ప్రాక్టికల్ గా అమలు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్స్ కేంద్రాల దగ్గర ఎన్నికల సమగ్రత తీసుకున్నప్పుడు బ్యాలెన్స్ బాక్సులు బ్యాలెన్స్ పేపర్లు ఇతర ఎన్నికల సామాగ్రిగా ఉందా లేదా అని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో తహేర బేగం మాట్లాడుతూ... గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని పిఓలు బ్యాలెన్స్ బాక్సులు బ్యాలెన్స్ పేపర్లు సరిగా ఉన్నాయా ఏవైనా చినిగి ఉన్నాయా, సీరియల్ నంబర్లు సరిగా ఉన్నాయా లేవా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంటకు ముగుస్తుందని కనుక పిఓలు వెంటనే బ్యాలెన్స్ బాక్సు సరిగ్గా సీల్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముఖ్య గానే గెలిచిన అభ్యర్థులకు ధ్రువపత్రాలు జారీచేసి అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించాలని ఆమె తెలిపారు. మాస్టర్ ట్రైనర్ లు దేవేందర్, శ్రీనివాసులు పీఓ,ఏపివోలకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు ఓటములకు ఒక ఓటు కూడా చాలా ముఖ్యంగా పరిగణిస్తారు, కాబట్టి పిఓలు అత్యంత జాగ్రత్తగా పారదర్శకంగా ఎన్నికల నియమాలని పాటిస్తూ ఎటువంటి తప్పులు దొరలకుండా ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తహేరా బేగం, తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎంఈఓ రాజులు,ఎంపీఓ ప్రకాష్, మాస్టర్ ట్రైనర్ లు దేవేందర్, శ్రీనివాస్, పిఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలు నెలాఖరుగా పరిష్కరించకపోతే...
# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్రలు

### టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య.. ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ

**కుత్బుల్లాపూర్/మేడ్చల్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి )**
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ






వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘం అధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో-కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో-కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.


### స్కూళ్లకు 6 రోజుల సెలవు

సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందర్భేగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర యం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..**

18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి.



ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

### వ్యక్తిగత వైరమే టారీఫ్‌ల పెంపుకు కారణం

**మొదటిపేజీ తరువాయి..**

చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒక సాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్ లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారం చేసుకున్నారు. ఈ ప్రచారానికి పాక్ వంతపాడగా.. భారత్ మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోదీ పలు సందరాల్లో స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా సహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్ పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారీఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందని చెప్పారు. పాకిస్థాన్ పై 19 శాతం టారీఫ్ లు విధించిన ట్రంప్.. భారత్ పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు. తాజాగా హంగేరీలో విక్టర్ ఓర్బన్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ మినహాయింపు ఇవ్వటాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967